www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 68 గురువారం, డిసెంబర్ 04, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## త్వరలోనే మరో 40వేల
# ఉద్యోగాల భర్తీ

**ఇప్పటికే 60వేల ఉద్యోగాలు భర్తీ చేసాం**

**హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేసేది లేదు**

**తెలంగాణ ఉద్యమ జ్వాలలకు కరీంనగర్ కేంద్రం**

**ఎట్టి పరిస్థితుల్లోనూ గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం**

**బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఏమయ్యిందో చూశాం**

**సమర్థులనే సర్పంచ్‌లుగా ఎన్నుకోండి**

**హుస్నాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి**



**సిద్దిపేట,డిసెంబర్ 03** రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. తమ ప్రభుత్వంలో ఇప్పటికే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని.. త్వరలో మరో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేశారు. రెండున్నరేళ్ల పాలన పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. బుధవారం మిగతా2లో...



## బెంగాల్‌లో సర్ సక్రమంగా
# సాగేలా చూడండి

**బిజెపి ఎంపిలకు మోడీ హితోక్తులు**

**న్యూఢిల్లీ, 03 :** పశ్చిమబెంగాల్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాని నిర్వహణపై బెంగాల్‌కు చెందిన భాజపా ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారని సమాచారం. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హత లేని వారిని తొలగించడమే దాని ఉద్దేశమని, మిగతా2లో...

## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

**రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్**

**భట్టితో కలిసి ఆహ్వానించిన సిఎం రేవంత్**

**దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం**



2లో



## మూగ బాలుడిపై
# కుక్కల దాడి

**మెరుగైన వైద్యం అందించాలని రేవంత్ ఆదేశం**



**హైదరాబాద్,డిసెంబర్ 03 :** హయత్‌నగర్‌లో మూగ బాలుడు ప్రేమ్ చంద్‌పై వీధి కుక్కలు దాడి చేసిన ఘటనపై ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయంలోని అధికారులతో ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బాలుడి పరిస్థితిపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల దాడిలో మిగతా2లో...

## అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

**మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా ఉండాలి**

**గ్రామస్థాయి నుంచి అభివృద్ధి కమిటీల ఏర్పాటు**

**జనసేన ముఖ్యనేతల సమావేశంలో పవన్ దిశానిర్దేశం**



**మంగళగిరి,డిసెంబర్ 03 :** జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచాయతీల నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు అభివృద్ధిలో భాగం కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యనేతలతో పవన్ సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ ప్రాంత అభివృద్ధిలో అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించేలా పార్టీ శ్రేణులను ముందుకు తీసుకువెళ్దామన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగామన్నారు. గ్రామ స్థాయిలో అయిదుగురు మిగతా2లో...

## ఓయూలో విద్యార్థులకు
# పాడైన అన్నం




2లో

## భూదార్ కార్డులపై
# ప్రభుత్వం కీలక నిర్ణయం

**భూ భారతిని సమగ్రంగా తయారు చేశాం**

**ప్రజలు మెచ్చే విధంగా భూభారతి చట్టం**

**రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి**



**హైదరాబాద్,డిసెంబర్ 03 :** భూదార్ కార్డులపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూ భారతిలో నియమ నిబంధనలు కఠినతరం చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతి చిన్న విషయానికి కోర్టుకు వెళ్లకుండా భూ భారతిని సమగ్రంగా తయారు చేశామన్నారు. 9 లక్షల ఫిర్యాదుల్లో న్యాయపర మైనవి పరిష్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలోని ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు ఓపెన్ చేశామని తెలిపారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధం చేశామని, స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వాటిని పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడి ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. భూదార్ కార్డులు సిద్ధం చేశామని.. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అందజేస్తామని చెప్పుకొచ్చారు. రెండో విడతలో 373 నక్షలేని గ్రామాల్లో సర్వే చేస్తామని..ఎన్నికల తర్వాత భూదార్ కార్డులు అందజేస్తామని తెలిపారు. రెండేళ్ల ప్రజా పాలనలో కేసీఆర్ హయాంలో తీసుకువచ్చిన ధరణిని బంగాళాఖాతంలో వేశామని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధరణిలో ఉన్న అనేక సీక్రెట్ లాకర్లు మిగతా2లో...



## రియల్ వ్యాపారులకు అనుకూలంగా
# హిల్ట్ పాలసీ

**- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 03 :** క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే తెలంగాణ ప్రభుత్వం 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్' హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ ఉందని ఆరోపించారు. దిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. పారిశ్రామికవాడలో పనిచేస్తున్న మిగతా2లో...



## పవన్ వ్యాఖ్యలు
# తెలంగాణకు వ్యతిరేకం

**తెలంగాణకు ఏనాడూ మద్దతు ఇవ్వని పవన్**

**మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్,డిసెంబర్ 03 :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రంగా స్పందించారు. ఎల్బీనగర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నాయని విమర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ బిడ్డలు ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేసిన కవిత, పవన్ కళ్యాణ్ మాత్రం ఆనాటి నుంచి ఇనాటి వరకు తెలంగాణకు వ్యతిరేకంగానే ఉన్నారని మండిపడ్డారు.మిగతా2లో...

## ఛత్తీస్‌గఢ్‌లో మరో
# ఎన్‌కౌంటర్

**- ఐదుగురు మావోలు.. ఒక పోలీస్ మృతి**



**బీజాపూర్,డిసెంబర్ 03 :** అడవుల్లో రక్తపుటేరులు పారుతున్నాయి. కేంద్రహోంశాఖ విధించిన గడువు సమీపిస్తున్న కొద్దీ అరణ్యాలు కాల్పుల మోతతో దద్దరిల్లు తున్నాయి. బుధవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్ జరిగినట్లు పోలీసులు తెలిపారు. పశ్చిమ బస్తర్ డివిజన్‌లోని అడవిలో భద్రతా సిబ్బందికి, మావోయిస్టులకు మధ్య కాల్పులు జరిగాయని అన్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు, పోలీసుల డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి) మిగతా2లో...

# తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం



**న్యూఢిల్లీ,డిసెంబర్ 03:** దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్–బెంగళూరు–చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండోదశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగ ళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో ..తెలంగాణలో పదేళ్లు తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిం దూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్య క్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజం లాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని? పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరిం చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమ ంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానిం చారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరిం చిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి అందజేశారు.

# అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా చేద్దామని తెలిపారు. అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారు పవన్ కల్యాణ్. మిగిలిన పదవుల భర్తీపై పలు సూచనలు చేశారు. కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పార్టీ కమిటీల నియామకంపై పవన్ పలు సూచనలు ఇచ్చారు. పవన్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గ స్థాయి వరకూ పార్టీ కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలకు అయిదుగురు చొప్పున సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఆ సభ్యులు స్థానికంగా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలి. ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్ గా పిఠాపురంలో నియోజకవర్గ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటైంది.. ఆ కమిటీ పని తీరును మదింపు చేసి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలు రూపకల్పన చేయాలి. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధించి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలి. ఈ విభాగంలో 11 మంది వరకు సభ్యులను నియమించాలి. ఈ విభాగం ముందుకు వచ్చే అంశం ప్రాధాన్యం, తీవ్రతను బట్టి ముగ్గురు లేదా మొత్తం విభాగంలోని సభ్యులు చర్చించి పరిష్కరించాలని పార్టీ అధినేత పవన్ దిశానిర్దేశర చేశారు. ఇకపై ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించాలని స్పష్టం చేశారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలి.. 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉండాలని నిర్ణయించారు.

# త్వరలోనే మరో 40వేల ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

హుస్నాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.262.68 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.ఇచ్చిన హామీ మేరకు త్వరలో మరో 40వేల ఉద్యోగాల భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. శ్రీకాంతాచారి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజాపాలన రెండున్నరేళ్లు పూర్తయ్యేలోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్ గా ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. వీలైనంత వరకు సర్పంచ్ లను ఏకగ్రీవం చేసుకోవాలని సూచించారు. పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్ గా ఎన్నుకోవద్దని చెప్పారు. ఎడ్యుకేషన్,ఇరిగేషన్ పై మా ప్రభుత్వం దృష్టి పెట్టింది. నెహ్రూ స్ఫూర్తితోనే మేం ముందుకెళ్తున్నాం. లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యింది. ఆనాడు ఎస్‌ఆర్‌ఎస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. రూ.2 లక్షల రుణామాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం మాదే. వ్యవసాయం దండగ కాదు..పండగ చేసి నిరూపించాం. లక్షా4 వేల కోట్లు రైతుల కోసం మా ప్రభుత్వం ఖర్చు చేసింది. మహిళలకు ఫ్రీ బస్సులే కాదు..బస్సు ఓనర్లను చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అప్పగించాం. అడిగిన ప్రతీ పేద ఇంటికి రేషన్ కార్డు ఇచ్చాం. ఆనాడు దొడ్డు బియ్యం ఇస్తే పశువులకు దాణ పెట్టేవాళ్లు. మా ప్రభుత్వం వచ్చాక సన్నబియ్యం ఇస్తున్నాం. ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లునిర్మిస్తున్నాం. హుస్నాబాద్ లో దేవుళ్లేమైనా పాలించారా?. హుస్నాబాద్లో గౌరెల్లి రిజర్వాయర్ ఎందుకు పూర్తి కాలేదు. పదేండ్లు హుస్నాబాద్ నిర్లక్ష్యానికి గురైంది. గౌరెల్లి రిజర్వాయర్లు పూర్తి చేసే భాద్యత నాది. ఆనాడు సిద్దిపేట,సిరిసిల్ల ,గజ్వేల్ నియోజకవర్గాలే అభివృద్ధి అయ్యాయి. ఐటీఐ కాలేజీలన్నింటిని ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతి విద్యార్థికి నెలనెలా రూ.2వేలు ఇస్తున్నాం. అని రేవంత్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ హుస్నాబాద్ నుంచే.. బహుజనులు దండు కట్టి ఉద్యమించారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం ఇక్కడి నుంచే ఉవ్వెత్తున ఎగసిపడిందని గుర్తుచేశారు. 2004లో కరీంనగర్ గడ్డ నుంచే తెలంగాణ ఇస్తానని ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారని చెప్పుకొచ్చారు. 2014లో స్వరాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని వ్యాఖ్యానించారు.గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చెయ్యం. త్వరలో గౌరెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం అని సీఎం ప్రకటించారు. సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ లో రూ. 262.78 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ. 44.12 కోట్లతో హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ. 45.15 కోట్లతో హుస్నాబాద్‌లో ం÷ుఅ ఏర్పాటుతో పాటు రూ. 20 కోట్లతో హుస్నాబాద్ మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే, రూ. 8.60 కోట్లతో ఖం యూనిట్ ఆఫీస్ కు శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 86 కోట్లతో హుస్నాబాద్ అర్బన్–కొత్తపల్లి ప్యాకేజీ–1లో భాగంగా 4 లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా.. రూ. 58.91 కోట్లతో హుస్నాబాద్– అక్కన్నపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ వెంకటస్వామి, శ్రీధర్‌బాబు తదితరులు సభలో పాల్గొన్నారు.

# భూదార్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఓపెన్ చేశామన్నారు. భూభారతిలో చెప్పిన విధంగా భూధార్ కార్డులు సిద్ధంగా ఉన్నాయన్నారు. భూభారతి చట్టంతో రైతులందరికీ మేలు జరుగుతుందన్నారు. ధరణిని బీఆర్ఎస్ సర్కార్ విదేశీ సంస్థకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ పవర్లోకి వచ్చాక భూ భారతిని కేంద్ర సంస్థకు అప్పగించామన్నారు. భయంకరమైన ధరణి వెబ్ సైట్ ను బంగాళాఖాతంలో పడేశామన్నారు. స్థానిక ఎన్నికల తర్వాత నక్షల్లేని గ్రామాల్లో సర్వేలు చేసి భూధార్ కార్డులిస్తామని తెలిపారు. ధరణి వెబ్ సైట్ తో బీఆర్ఎస్ రెవెన్యూ వ్యవస్థను కుప్పకూల్చిందన్నారు.ప్రజలు మెచ్చే భూ భారతి చట్టాన్నితమ ప్రభుత్వంలో తీసుకువచ్చామని పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్ కింద నక్షలేని 5గ్రామాల్లో భూ సర్వే పూర్తి చేశామని వివరించారు. ఇవాళ(బుధవారం) తెలంగాణ సచివాలయంలో మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. 6వేల మంది వీఆర్ఏలను నియమించామని తెలిపారు. 490మంది సర్వేయర్లకు లైసెన్స్‌లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. ఒక్కో రెవెన్యూ గ్రామానికి సర్వేయర్లను అలాట్ చేశామని తెలిపారు.

# రాహుల్‌ను విమర్శించే స్థాయి కెటిఆర్‌కు లేదు

## మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్ 03 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత కేటీఆర్‌కు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీది త్యాగాల కుటుంబమన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కుటుంబం రాజకీయం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రశ్నించే హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. విలువలు లేని రాజకీయాలు మంచిది కాదు. కేటీఆర్‌కు నైతిక విలువలు ఉంటే రాహుల్ గాంధీ గురించి ఇంకోసారి మాట్లాడొద్దు.

# బెంగాల్‌లో సర్ సక్రమంగా సాగేలా చూడండి

(మొదటి పేజీ తరువాయి)

ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇదిలాఉంటే.. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆందోళన చేపడుతోన్న సంగతి తెలిసిందే. ఈసీ 'భాజపా కమిషన్'గా మారిందని, దిల్లీ నుంచి వచ్చిన సూచనల ప్రకారం నడుచుకుంటోందని ఆరోపణలు చేస్తున్నారు. ఎన్ని కేంద్ర సంస్థలను రాష్ట్రంలోకి తీసుకువచ్చినా.. ఎంత ఖర్చుపెట్టినా తనను రాజకీయపరంగా ఓడించలేరని గతంలో విరుచుకుపడ్డారు. అలాగే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. అలాగే తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుం డా.. విపక్షాల ట్రాప్‌లో చిక్కవద్దని బెంగాల్ భాజపా ఎంపీలకు హితబోధ చేశారు. అంతేగాకుండా ఆ రాష్ట్రంలో భాజపా ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని గుర్తుచేశారు. 2021లో ఆ సంఖ్య 65కు చేరింది. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలతో పేర్కొన్నారు. కాగా.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందన వచ్చింది.

# ఛత్తీస్‌గడ్‌లో మరో ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

నుండి మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రాష్ట్రపోలీసుల్లోని రెం డు విభాగాలైన డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ మరియు సిఆర్‌పిఎఫ్ ఎలైట్ గ్రూప్ కోబ్రా (కమాండో బెటాలియన్ ఫర్ రిసోల్యూట్ యాక్షన్) ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారని ఆ అధికారి తెలిపారు. ఎన్‌కౌంటర్‌తో ఈ ఏడాది ఇప్పటివరకు 268మంది మావోయిస్టులు మరణించారు.

# రియల్ వ్యాపారులకు అనుకూలంగా హిల్ట్ పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

వారితో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు సహకారం అందించకుండా పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూరుస్తోందని విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు ఒక విధానం.. రైతులకు ఒక విధానమా? అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా అవినీతి జీవోను తెచ్చారన్నారు. హైదరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లోని వేల ఎకరాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లకు అనుమతిస్తే ట్రాఫిక్ పరిస్థితి ఏంటని నిలదీశారు.

# ఓయూలో విద్యార్థులకు పాడైన అన్నం

● విద్యార్థుల అందోళన కనువిప్పు కావాలి ● సిఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,డిసెంబర్ 03 :** మింగ మెతుకు లేదు.. మీసాలకు సంపంగి నూనె అన్నట్లుగా రేవంత్ పాలన తీరు ఉందని సిద్దిపేట ఎమ్మెల్యే,బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఓయూ లా కాలేజీ మెస్‌లో పాడైపోయిన అన్నం పెడుతున్నారని విద్యార్థులు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేయడం కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతోందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వేయి కోట్లు ఇస్తానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి గారు.. కనీసం విద్యార్థులకు ఒక పూట మంచి భోజనం పెట్టలేక పోవడం సిగ్గుచేటు అని హరీశ్‌రావు విమర్శించారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజనంలో గొడ్డుకారం, గురుకులాల్లో పురుగుల అన్నం, ఇప్పుడు యూనివర్సిటీల్లో పాడైపోయిన భోజనం.. ఇదేనా కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సాధించిన ఘనత అని నిలదీశారు. అడుగడుగునా యూనివర్సిటీ పర్యవేక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. రేవంత్ రెడ్డి గారూ.. మీ చేతగానితనంతో విద్యార్థుల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని ఆగం చేయకండి అని హరీశ్‌రావు హితవుపలికారు. ఇప్పటికైనా ప్రగల్భాలు మాని.. విద్యార్థులకు కడుపునిండా మంచి భోజనం పెట్టండని సూచించారు.

# పవన్ వ్యాఖ్యలు తెలంగాణకు వ్యతిరేకం

(మొదటి పేజీ తరువాయి)

పవన్ కళ్యాణ్ తెలంగాణ నాయకుల దిష్టి కళ్లతో కోనసీమ పాడైందని అనడంపై కవిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఏనాడూ దిష్టి పెట్టలేదు. కోనసీమ మాదిరిగా తెలంగాణ కావాలనుకున్నాం. తెలంగాణ బిడ్డల మనసు చాలా గొప్పది, మేము పెద్దగా ఆలోచిస్తాం అని ఆమె అన్నారు. తమ రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు అవుతున్నా, ఎప్పుడు కూడా జై తెలంగాణ, జై ఆంధ్రా అనే తాము కోరుకున్నామని, తెలంగాణ ఎంత బాగుందో ఆంధ్రా కూడా అంతే బాగుండాలని ఆకాంక్షించామని ఆమె స్పష్టం చేశారు. ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని నేను పార్లమెంట్‌లో కూడా మాట్లాడాను. పక్కోడు బాగుంటే మా కళ్లు మండవు. పక్కోనిది గుంజుకోవాలనుకునే వాళ్లం కాదు. మేము బాగుండాలని కోరుకుంటాం కానీ, పక్కోడు చెడిపోవాలని అనుకోం. అలా అనుకొని ఉంటే తెలంగాణ ఉద్యమ స్వరూపం వేరేలా ఉండేది. మా బిడ్డలు ప్రాణాలు త్యాగం చేశారే తప్ప, ఒక్క పరాయి రాష్ట్రం వారి మీద కూడా చేయి ఎత్తలేదఅని కవిత వివరించారు

# మూగ బాలుడిపై కుక్కల దాడి

(మొదటి పేజీ తరువాయి)

గాయపడిన బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వారిని అదేశించారు. బాలుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అతడికి అవసరమైన తక్షణ సాయం అందించాలని సూచించారు. స్వయంగా బాలుడిని పరామర్శించటంతో పాటు, ఆ కుటుంబాన్ని కూడా కలిసి.. వారి బాగోగులు పరిశీలించి, ప్రభుత్వ పరంగా వారిని ఆదుకోవాలని కమిషనర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో జరిగిన సంఘటనలు అనుభవాలను దృష్టిలో పెట్టుకొని. . తక్షణం వీధి కుక్కల దాడుల కట్టడికి చర్యలు చేపట్టాలని ఆయన అదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.హయత్‌నగర్ షిర్డీ నగర్‌లో బి తిరుపతి, చంద్రకళ దంపతులు నివసిస్తున్నారు. అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌గా తిరపతి పని చేస్తున్నాడు. అతడి భార్య చంద్రకళ కూలీ పని చేస్తుంది. వీరికి ప్రేమ్‌చంద్ (8) కుమారుడు ఉన్నాడు. అతడికి మాటల రావు. మంగళవారం ఉదయం ప్రేమ్ చంద్.. తన ఇంటి సమీపంలోని కిరాణ దుకాణానికి వెళ్తున్నాడు. కుక్కల గుంపు అతడిపై మూకుమ్మడిగా దాడి చేశాయి. శీతాకాలం కావడంతో అతడు స్వెటర్ ధరించాడు. స్వెటర్‌ను నోటితో కరిచి అతడిని కొంత దూరం లాక్కెళ్లాయి. ప్రేమ్ చంద్ మూగవాడు కావడంతో కేకలు వేయలేక నిస్సహాయంగా ఉండిపోయాడు. స్థానికులు వెంటనే స్పందించి.. రాళ్లు విసిరి కుక్కలను తరిమికొట్టారు. ఈ ఘటనలో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే స్పందించి.. 108 అంబులెన్స్‌కు కాల్ చేశారు. వాహనంలో అతడిని ఫీవర్ ఆసుపత్రికి తరలించారు. బాలుడికి మెరుగైన వైద్య చికిత్స కోసం నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. బాలుడి చెవకి వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం ఆ బాలుడిని ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు అతడి తల్లిదండ్రులు వెల్లడించారు.


# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

### 4 వార్డు సభ్యురాలుగా మూడు లీలాబాయి



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03 (పీపుల్స్ న్యూస్ )**నేను లక్ష్మీదేవి పేట గ్రామం నందు 4వ వార్డులో వార్డు సభ్యురాలిగా కాంగ్రెస్ పార్టీ తరపున నామినేషన్ వేసాను కావున నాయందు దయ ఉంచి నన్ను 4 వ వార్డు అభ్యర్థిగా నన్ను గెలిపించాలని 4వ వార్డు ప్రజలను కోరుకుంటున్నాను.నా విజ్ఞప్తి నేను 4 వ వార్డు నుండి గెలిచిన పిమ్మట 4 వ వార్డులో ఎలాంటి డ్రైనేజ్ సమస్య లేకుండా,మురికి కాలువలను శుభ్రం చేపిస్తూ, సీసీ రోడ్లు లేని చోట రోడ్లు వేపిస్తూ, వీధిలైట్ల సమస్య తలెత్తకుండ చేయిస్తూ ,4 వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలలో మమేకమై ఉంటాను విజ్ఞప్తి చేస్తున్నా

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**రేగొండ,డిసెంబర్ 3(పీపుల్స్ న్యూస్):**ఈనెల 11న జరిగే 2వ సాధారణ స్థానిక సంస్థల నేపథ్యంలో చేరికలపర్వం గత రెండు రోజుల నుంచి ముమ్మరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మూడుతన పెల్లి కుమారస్వామి బుధవారం కాంగ్రెస్ పార్టీని వీడి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స్వగృహంలో కాంగ్రెస్ నాయకులు కుమారస్వామి ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తీసుకురావడంతో సాదరంగా ఆహ్వానించి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పంచగిరి సుధాకర్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మేడిపల్లి అశోక్,కొండ సురేందర్, పల్నాటి శ్రీనివాస్, కనుకుంట్ల దేవేందర్, రూపురెడ్డి భగవాన్ రెడ్డి, మేడిపల్లి ప్రభాకర్,రియాజ్, రావుల రమేష్, సరూరాజు, రావుల రజనీకాంత్,సదాశివసారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను సక్రమంగా పంపించాలి

### గడిపల్లె అంగన్వాడీ టీచర్ ఏడెల్లి సునీత.



**రేగొండ,డిసెంబర్ 3(పీపుల్స్ న్యూస్)** మూడేళ్ల పిల్లలను సక్రమంగా అంగన్వాడి కేంద్రాలకు పంపించేలా ప్రతి తల్లిదండ్రులు కృషి చేయాలని రేగొండ మండల కేంద్రంలోని గడిపల్లె అంగన్వాడి కేంద్రం టీచర్ ఎడెల్లి సునీత కోరారు.విలేజి హెల్త్ శానిటేషన్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం అంగన్వాడి కేంద్రంలో టీచర్ ఎడెల్లి సునీత వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్య క్రమంలో పిల్లలు తల్లులు పాల్గొనగా టీచర్ సునీత మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య, పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ ఆరోగ్యంగా ఉండేలా ఎప్పటికప్పుడు అంగన్వాడి కేంద్రాల్లో బరువు ఎత్తు, ఆరోగ్య పరిశుభ్రత అలవాట్లను చిన్ననాటి నుంచే నేర్పించడం పట్ల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో పలువురు కలిసి అన్న ప్రసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిల్లల తల్లులకు నెలవారిగా అందించే గుడ్లు బాలమృతం పాల ప్యాకెట్లను టీచర్స్ ఎడెల్లి సునీత తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఏఎన్ఎం యాదలక్ష్మి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు వనిత, ఆశా వర్కర్ దోపతి ఇందిరా, ఆయా సరోజన లు పిల్లల తల్లులకు అందజేశారు.

# దివ్యాంగులు ఆత్మాన్యూనత భావానికి లోను కావద్దు..

### రేగొండ పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం వి దేవేందర్.





**రేగొండ,డిసెంబర్ 3(పీపుల్స్ న్యూస్)** దివ్యాంగులు ఆత్మానియా ఆత్మాన్యూనత భావాలకు లోను కాకుండా దివ్యంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని రేగొండ పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వి దేవేందర్ పిలుపునిచ్చారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను బుధవారం రేగొండ మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ)లో దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక ఉపాధ్యాయురాలు కే.మానస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమానికి రేగొండ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి.దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై దివ్యంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సేవలను మండలంలో ఉన్న దివ్యాంగ పిల్లలందరూ సమగ్ర శిక్ష-తెలంగాణ అందించే సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, దివ్యాంగులు ఆత్మాన్యూనత భావానికి లోను కావద్దని వారికి ధైర్యం నింపేలా ఉత్తేజం నింపారు. దివ్యాంగ పిల్లలకి అకాడమిక్ బెనిఫిట్స్, ఫైనాన్షియల్ బెనిఫిట్స్ దివ్యాంగ విద్యార్థులకు సకాలంలో అందే విధంగా చూడాలని ప్రత్యేక ఉపాధ్యాయులను దేవేందర్ కోరారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా దివ్యాంగ విద్యార్థులలోని ఆత్మన్యూనత భావాన్ని తొలగించవచ్చని తెలిపారు.అదేవిధంగా స్టీఫెన్ హాకింగ్, థామస్ అల్వా ఎడిసన్ మరియు ఇతర రంగాలలో సక్సెస్ అయినటువంటి దివ్యాంగుల యొక్క సక్సెస్ స్టోరీలకు సంబంధించిన వీడియో క్లిప్పులను వారికి చూపించడం జరిగింది. ఇంకా వారికి సంబంధించినటువంటి ఆటలు స్పీడ్ వాకింగ్, మ్యూజికల్ చైర్, మ్యూజికల్ ఆల్ఫాబెట్స్, క్యారంబోర్డ్ వంటి ఆటలను ఆడించడం జరిగింది. ఈ ఆటల పోటీలలో దివ్యాంగ పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అలాగే పాల్గొన్న అందరు విద్యార్థులకు కూడా బహుమతులను అందజేయడం జరిగిందని ప్రత్యేక ఉపాధ్యాయురాలు మానస తెలిపారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక ఉపాధ్యాయురాలు కే.మానస, డి.హరిత భాను, విద్యార్థులకు ఫిజియోథెరపీ చేసేటటువంటి ఫిజియోథెరపిస్ట్ ప్రశాంత్ రేగొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడపనాయుడు, అలాగే మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది లక్ష్మణ్, నరేష్, రాజేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకూడదు

### ..... వెంకటాపూర్ మండల విద్యాశాఖాధికారి టి ప్రభాకర్.





**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03 (పీపుల్స్ న్యూస్)** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు,క్యారమ్,మ్యూజికల్ చైర్ తదితర ఆటలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థుని,విద్యార్థులకు మండల విద్యాశాఖాధికారి టి. ప్రభాకర్ ప్రాథమిక పాఠశాలు ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగినది. దివ్యాంగులు ఏదో ఒక అవయవం లోపం ఉండడం వలన వారిని తక్కువ చేసి చిన్నచూపు చూడడం సమంజసం కాదని ఎంతోమంది దేశంలో గాని ప్రపంచంలో విద్యను నమ్ముకుని చాలామంది ఉన్నతమైన స్థానంలో దివ్యాంగులు ఉన్నారని వారికి తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ప్రత్యేక వారిపై చొరవ చూపి వారు కూడా సాటి విద్యార్థి వలె అన్ని రంగాల్లో ముందుండే విధంగా కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రాధిక మాట్లాడుతూ దివ్యాంగులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో రకాలుగా సదుపాయాలను కల్పిస్తుందని వారి తల్లిదండ్రులు ఇలాంటి పిల్లలపై శ్రద్ధ చూపకుండా ఉండకూడదని వారు కూడా మంచి ఉన్నతమైన స్థానంలో ఉండే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లిప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాజయ్య,స్వప్న, సుమలత,ఐఆర్పీలు గంగాధర్,సుకన్య,సీఆర్పీ కుమార్ పాద్య దివ్యాంగుల విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పనిచేయాలి

### దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు.
### ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది.
### వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉంది.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.












**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03 ( పీపుల్స్ న్యూస్)**దివ్యాంగుల సాధికారతే లక్ష్యంగా పని5చేయాలని, దివ్యాంగులు సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులదని, వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం అనే నేపథ్యం" తో ములుగు జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దివ్యాంగుల హక్కులు, అవకాశాలు, సామాజిక బాధ్యతల పై ముఖ్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఈ సమాజానికి స్ఫూర్తి ప్రదాతలని, ప్రపంచ వేదికపై మన దేశ కీర్తిని చాటిన ఘనత దివ్యాంగులది అన్నారు. వారితో ఆత్మీయంగా మెలగాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని సూచించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో తెలియజేసిన పలు డిమాండ్లపై కలెక్టర్ స్పందించించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దివ్యాంగులు ఉపాధి హామీలో కూడా నిర్దేశించిన లక్ష్యం మేరకు పనిదినాలు పూర్తిచేయాలని, అలాగే దివ్యాంగులు దివ్యాంగుల స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల వడ్డీలేని ఋణాలు వస్తాయి. కాబట్టి వాటిని వినియోగించు కొని ఆర్థిక స్థిరత్వం సాధించాలని దివ్యాంగులకు సూచించారు. ములుగు జిల్లాలో దివ్యాంగుల విద్య, ఆరోగ్యం, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో వారికి సేవలు అందించేందుకు మరింత అంకితభావంతో పనిచేయడానికి కట్టుబడి ఉన్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన ఆవశ్యకతను గుర్తు చేస్తుందని, అందులో భాగంగానే దివ్యాంగుల సామర్థ్యాలు, ప్రతిభను వెలికితీసే విధంగా ఇలాంటి వేదికలను ఏర్పాటు చేయడం దివ్యాంగుల పురోభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. మన సమాజం మరింత సమగ్రతతో, అభివృద్ధి దిశగా సాగాలంటే దివ్యాంగులను ప్రోత్సహించడం, వారి కోసం సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమాధికారి తుల రవి స్వాగతోపన్యాసం చేస్తూ దివ్యాంగులు దైవంతో సమానం అని, వారు విభిన్న ప్రతిభా పాటవాలు కలిగిన వారని అన్నారు. మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు దివ్యాంగులకు అందించిన సేవలను వివరించారు. దివ్యాంగుల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని, అర్హులైన దివ్యా%శీ%గులు వాటిని వినియోగించుకొని స్వయం సమృద్ధిని సాధించాలని కోరారు. అనంతరం దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటివరకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను గూర్చి వివరించారు. డి ఆర్ డి ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ దివ్యాంగులు తాము ఒంటరి అన్న భావనలో ఎప్పుడూ ఉండరాదని, సమాజం కూడా వారికి తోడుగా, వారి ఎదుగుదలలో అండగా నిలవాల్సిన అవసరముందని అన్నారు. ప్రభుత్వం కూడా ఈ రోజు కార్యక్రమ ముఖ్య నేపథ్యం అయిన "సామాజిక పురోగతిని ముందుకు తీసుకు వెళ్ళడానికి దివ్యాంగులను కలుపుకునే సమాజాన్ని రూపొందించడం" అనే నినాదం స్ఫూర్తిగా డి ఆర్ డి ఏ ద్వారా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతు%శీ%దని, తద్వారా దివ్యాంగులు ఐక్యతతో వారి సమస్యలపైన చర్చించుకునే వీలుండడంతో పాటు, ఎవరిపైనా ఆధార పడకుండా ఈ సంఘాల ద్వారా దివ్యాంగులు అంతా కలిసికట్టుగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే దివ్యాంగులైన చిన్నారుల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే డి ఆర్ డి ఏ ద్వారా ఏటూరు నాగారం %డ% మంగపేట మండలాల్లో దివ్యా%శీ%గుల కొరకు ప్రత్యేక నైబర్ హుడ్ కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందని, వీటిల్లో ఒక స్పీచ్ థెరపిస్ట్, ఫిజియో థెరపిస్ట్ మరియు కౌన్సిలర్ లు ప్రతినెల 1వ 16వ తారీఖులో మంగపేటలో అలాగే 8 వ, 23 వ తారీఖులో ఏటూరునాగారం లో అందుబాటులో ఉంటారని కావున జిల్లాలో అవసరమున్న దివ్యాంగులు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం కోసం డి ఆర్ డి ఏ ద్వారా జిల్లాలో చేసిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా దివ్యా%శీ%గుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన శ్రీనివాస్ సంయుక్తంగా మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మ న్యూనతతో కాకుండా ధైర్యంగా లక్ష్యం వైపు అడుగువేయాలని సూచించారు. ఒకప్పుడు సమాజంలో దివ్యాంగులు అంటే చిన్న చూపు ఉండేదని, సామాజిక అభివృద్ధి, అందరూ చదువుకోవడం తో ముఖ్యంగా దివ్యాంగుల్లో తమ హక్కులపై స్పష్టమైన అవగాహన, ఆత్మ గౌరవం పై బలమైన పట్టుదల ఏర్పడిందని అన్నారు. దివ్యాంగుల సంరక్షణ, అభివృద్ధి, సంక్షేమం కొరకు 2016వ సం.లో ప్రత్యేక చట్టాన్ని చేయడం జరిగిందని, ఈ చట్టాన్ని దివ్యాంగులు తప్పక వినియోగించుకోవాలని సూచించారు. అలాగే దివ్యాంగుల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఈ చట్టంపై క్షేత్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, బ్యాంక్ తో సంబంధం లేకుండా ప్రభుత్వం నేరుగా ఋణాలు మంజూరు చేసేలా చూడాలని, దివ్యాంగులకు ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని. సదరం క్యాంపులో దివ్యాంగ కమిటీ సభ్యులను భాగస్వామ్య%శీ% చేయాలని వారి డిమాండ్లతో కూడిన వివిధ అంశాలను జిల్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళారు. అలాగే దివ్యాంగులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేలా జిల్లాలో దివ్యాంగులకు క్రీడలు మరియు ఇతర స్ఫూర్తివంతమైన కార్యక్రమాలు నిర్వహించిన డి డబ్ల్యు ఓ, డి ఆర్ డి ఓ లకు ధన్యవాదాలు తెలిపారు. ఆ తదుపరి దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం %డ% వారి ఎదుగుదల కోసం అంతా కట్టుబడి ఉంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తదనంతరం గతవారం జిల్లాకేంద్రం లో నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసి పాల్గొని విజేతలుగా నిలిచిన దివ్యాంగ క్రీడాకారులకు అందరికీ ముఖ్య అతిథి చేతుల మీద మెడల్స్, బహుమతులు మరి ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో డి ఆర్ డి ఏ, ఏ పి డి లు, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పూజరి మాణిక్యం, కనకం రాజు, సంఘం సభ్యులు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కార్యక్రమ ఇంచార్జ్ నాగేంద్ర, కొర్ర శంకర్, మహమ్మద్ మీర్జా బేగ్, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి సిపి ఓ ఓంకార్, డి సి పి యు, సి హెచ్ ఎల్, సఖి విభాగాల సిబ్బంది, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ సమక్షంలో జీ.పి ఎన్నికల పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్





**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03 ( పీపుల్స్ న్యూస్)**గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ దివాకర టి.ఎస్., సాధారణ పరిశీలకుడు (ఎన్నికలు) ప్రశాంత్ కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్, హైదరాబాద్, సమక్షంలో బుదవారం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 146 గ్రామ పంచాయతీల సర్పంచ్, 1290 వార్డుల స్థానాలకు, 1306 పోలింగ్ స్టేషన్ ల లో ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతో పాటు,ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డీపీఓ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పకట్లపాలెం స్కూల్ లో స్పెషల్ ఆఫీసర్ తనిఖీ



**బోనకల్, ఖమ్మం, డిసెంబర్ 3,(పీపుల్స్ న్యూస్)** చొప్పకట్లపాలెంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ కె విజయభాస్కర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పుల్లయ్య బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థుల హాజరును పరిశీలించారు. కలెక్టర్ గారి అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ ప్రోగ్రామ్ ను కూడా పరిశీలించారు. ఇక్కడ 80% నుండి 90% వరకు పిల్లలు చదువుకుంటున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు స్పెషల్ ఆఫీసర్ కు నివేదించారు. విద్యార్థులకు స్కూల్ లో అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు. ఇక్కడ ఉన్నటువంటి 40 మంది పిల్లలకు ఈ స్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశుభ్రంగా, నాణ్యతతో అందిస్తున్నట్లు తనిఖీ అధికారులు గమనించారు. తమ పిల్లలకు అందిస్తున్న తరహాలోనే పాఠశాల సిబ్బంది చాలా శ్రద్ధతో వంట చేశారని ప్రశంసించారు. అదేవిధంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బోనకల్ మండలంలోని దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు.

# విద్యా వైద్య ఉపాధి అవకాశాలు కల్పిస్తా: స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అంతోటి ఉష.

**చెన్నారం పంచాయతీ సర్పంచ్ గా ఆశీర్వదించండి: స్వతంత్ర అభ్యర్థి అంతోటి ఉష**



**నేలకొండపల్లి/ఖమ్మం/డిసెంబర్3/(పీపుల్స్ న్యూస్)**గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీ లేకుండా కృషి చేస్తానని ఆర్ఎంపీ వైద్యురాలు,సర్పంచ్ అభ్యర్థిని అంతోటి ఉష అన్నారు. నేలకొండపల్లి మండలంలోని చెన్నారం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా మంగళవారం ఆమె మద్దతుదారులతో కలిసి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని తెలిపారు. ప్రధానంగా విద్య,వైద్యం పై దృష్టి సారించడమే కాకుండా ఉపాధి మార్గాలను కూడా కల్పిస్తానని చెప్పారు. గ్రామంలోని ఒకటి నుండి పదో తరగతి చదివే విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ కేంద్రాన్ని చేసి గురుకుల,నవోదయ,సైనిక్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణను అందిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలకి ధీటుగా ఇంగ్లీష్ మీడియం విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. వైద్య వృత్తిలో కొనసాగుతూ అనేక మంది నిరుపేదలకు ఉచితంగా వైద్యం చేశానన్నారు. కరోనా విపత్తు సమయంలో గ్రామంలోని అనేక మంది కరోనా బారిన పడి ఇబ్బంది పడుతుంటే,ఎవరు పట్టించుకోక పోతే ధైర్యంగా తను ముందుకు వచ్చి వైద్య సేవలు అందించానని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని కాపాడేందుకు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతానని భరోసా ఇచ్చారు. తన సేవలను గుర్తించి గ్రామస్తులు సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు వస్తున్న జూపాక..!!

**సర్పంచ్‌గా ప్రజాసేవకు సిద్ధమైన జూపాక శ్రీనివాస్.**
**అభివృద్ధి కోసం పారదర్శకమైన పాలన అందిస్తా.**






**గోదావరిఖని డిసెంబర్ 3 (పీపుల్స్ న్యూస్):** ఎగ్లాస్ పూర్ సర్పంచ్ అభ్యర్థిగా జూపాక శ్రీనివాస్ విద్యార్థి ఉద్యమాల నుండి సామాజిక సేవ వరకు ప్రజలకు అండగా ఉంటూ వచ్చాడు. పెద్దపల్లి జిల్లా ఏగ్లాస్ పూర్ గ్రామంలో ఎప్పుడూ ప్రజల సమస్యలకు ముందుండే, విద్యార్థి ఉద్యమాలతో ప్రజాసేవ ప్రారంభించిన యువ నాయకుడు జూపాక శ్రీనివాస్ ఇప్పుడు సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకొచ్చారు. చిన్నప్పటి నుంచే సేవాభావంతో ఎదిగిన శ్రీనివాస్, విద్యా దశలోనే గ్రామ అభివృద్ధి, విద్యార్థుల హక్కుల కోసం పలు పోరాటాలు చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. గ్రామంలో ప్రతి సమస్యకు స్పందిస్తూ,రోడ్లు, తాగునీరు, వెలుతురు, ఉద్యోగాలు, యువతకు అవకాశాలు వంటి అంశాలపై ఎన్నో కార్యక్రమాలు నిర్వహించిన శ్రీనివాస్, ఎల్లప్పుడూ ప్రజలకే అండగా నిలిచారు. “పని చూపించే నాయకత్వమే ప్రజలకు అవసరం” అనే నమ్మకంతో సర్వదా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరుతూ, జూపాక శ్రీనివాస్ అన్నారు. ఎగ్లాస్ పూర్ అభివృద్ధే నా లక్ష్యం. గ్రామ ప్రజల ఆశీస్సులతో నాకు అవకాశం ఇవ్వండి. మీ ప్రతి సమస్యలో, మీ ఇంటి ముందే నిలబడి పరిష్కారం చూపే నాయకుడిని అవుతాను. అభివృద్ధి కోసం, పారదర్శక పాలన కోసం మీ ఒక్క ఓటు నాకు అండగా నిలవాలి గ్రామ ప్రజలను అభ్యర్థించారు. ఎగ్లాస్ పూర్ గ్రామాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో జూపాక శ్రీనివాస్ ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు.

# సర్పంచ్ అభ్యర్థి పై ఎన్నికల అధికారులకు పిర్యాదు..

**నేరచరిత్ర ను గోప్యంగా ఉంచాడని ఆరోపణ..**
**వివిధ పోలీస్ స్టేషన్ల లో పదికి పైగా నమోదైన కేసులు..**
**సెల్ఫ్ డిక్లరేషన్ లో పొందుపర్చని కేసుల వివరాలు..**
**నామినేషన్ ను తిరస్కరించాలని ఆధారాలతో అధికారులకు వినతి..**
**పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎన్నికల అధికారులపై మండిపాటు...**




copy to RDO
copy to collector
Copy to Election commission

**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03 (పీపుల్స్ న్యూస్)**వెంకటాపూర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వెంకటాపూర్ మండలంలో రెండో విడత నామినేషన్ల ప్రక్రియ కొనసాగిన విషయం తెలిసిందే. కాగా,బుధవారం వెంకటాపూర్ మండలంలో ఎన్నికల అధికారులు స్క్రూటీని కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాషబోయిన పోషాలు సర్పంచ్ అభ్యర్థి గా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ పత్రాల్లో ఎన్నికల నియమాల ప్రకారం స్థిర ఆస్తుల, నేర చరిత్ర ను సెల్ఫ్ అఫడవిట్ లో తెలియజేయాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా తన నేర చరిత్ర ను గోప్యత పాటించాడు. ఆ విషయం తెలుసుకున్న మిగతా సర్పంచ్ అభ్యర్థులు బుధవారం వెంకటాపూర్ మండల కేంద్రం చేరుకొని పోషాలు పై లిఖితపూర్వకంగా R O కి ఫిర్యాదు చేయడంతో పాటు ఆయన చరిత్రకు సంబంధించిన పూర్తి ఆధారాలను అందజేశారు. అయినప్పటికీ సంబంధిత ఎన్నికల అధికారులు అదేమీ పెద్ద నేరం కాదన్నట్టుగా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నామినేషన్ పత్రంలో తన నేరచరిత్రను పొందుపరచక పోవడం నేరమని ఎన్నికల నియమావళి ప్రకారంగా ఎన్నికల సంఘం అధికారులను తప్పుదోవ పట్టించడమేనని పేర్కొన్నారు. అయినప్పటికీ ఎన్నికల అధికారులు పోశాలుకు ఎందుకు మద్దతిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. ఆర్వో ఈ అంశంపై చర్యలు తీసుకోకపోతే ఆర్డీవో తో పాటు జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు వారు వెల్లడించారు. అవసరమైతే ఈ అంశంపై కోర్టుకు కూడా పోయేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మిగతా సర్పంచ్ అభ్యర్థులు పేర్కొంటున్నారు. వాస్తవానికి ఒక అభ్యర్థి పై ఎలిగేషన్ వచ్చిందంటే మండల స్థాయి అధికారి ఎంపిడిఓ తో పాటు స్థానిక ఎస్సై పిలిపించి సదరు అభ్యర్థి నేర చరిత్రకు సంబంధించిన వివరాలను సేకరించాల్సి ఉంటుందని అలా కాకుండా ఎన్నికల అధికారులు సొంత నిర్ణయాలు తీసుకుంటు న్నట్లు వారు వెల్లడించారు. ఆరోపణ నేపథ్యంలో సదురు అభ్యర్థి ఎలాంటి కేసులు లేవని సర్టిఫికెట్ తీసుకురావాల్సి ఉంటుందని అలాంటిదేమీ చెప్పకుండా తాత్సారం చేయడం సరికాదని వారు మండిపడ్డారు. ఏదేమైనా వెంకటాపూర్ మండలంలో ఈ అంశం బుధవారం చర్చనీయాంశంగా మారింది. సర్పంచ్ అభ్యర్థి పోశాలు పై రేగొండ, ఘనపూర్, హసన్ పర్తి, కేయూ, ఎనమాముల పోలీస్ స్టేషన్లలో పలు కేసులు ఉన్నాయని, పలుమార్లు జైలుకు సైతం పోయి వచ్చాడని తోటి అభ్యర్థులు ఆరోపిస్తున్నారు.

# మేడారం జాతరకు విద్యుత్ సరఫరా ఏర్పాట్లు వేగవంతం

**ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్**
**జంపన్న వాగు వద్ద మొదటిసారిగా 6 టవర్‌ల నిర్మాణం**
**కొత్త 33/11 కెవి నార్లాపూర్ సబ్‌స్టేషన్ అందుబాటులోకి**
**సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద కవర్డ్ కండక్టర్ ఏర్పాటు**
**మేడారం జాతర విద్యుత్ పనుల పురోగతిపై సమగ్ర సమీక్ష**











**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 03 ( పీపుల్స్ న్యూస్)**ప్రతి రెండు సంవత్సరాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే మేడారం కుంభమేళా జాతరకు యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎన్పీడీసీఎల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం ములుగు సర్కిల్ పరిధిలోని మేడారం 33/11 కెవి సబ్‌స్టేషన్ వద్ద అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం లో సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి సీఎండీ మాట్లాడుతూ ఇప్పటివరకు 8 కిలోమీటర్ల మేర కవర్డ్ కండక్టర్ పనులు పూర్తి కాగా, భక్తుల రద్దీ పెరిగే సందర్భంలో విద్యుత్ లోపాలు లేకుండా ఉండేందుకు 70 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 25 కిలోమీటర్ల మేర లైన్ పనులు పూర్తి అయినట్టు వెల్లడించారు. మిగిలిన పనులను ఈ నెల 20వ తేదీలోపు అన్ని పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాణ్యతలో ఎలాంటి రాజీపడవద్దని, భక్తులకు సమస్యలు లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. అదనంగా సమ్మక్క సబ్‌స్టేషన్‌లో 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు జరుగుతోందని,విద్యుత్ అంతరాయం లేకుండా ఉండటానికి జంపన్న వాగు వద్ద 6 టవర్ పోల్స్ నిర్మాణం చేపట్టగా, అందులో 4 టవర్లు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. కొత్తగా నిర్మాణంలో ఉన్న 33/11 కెవి నార్లాపూర్ సబ్‌స్టేషన్‌ను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఏజెన్సీలను ఆదేశించారు. పస్రా సెక్షన్ ఆఫీస్‌లో నిర్మిస్తున్న కంట్రోల్ రూం, డ్యూటీ రూం పనులను స్వయంగా పర్యవేక్షించారు. అలాగే గట్టమ్మ ఆలయం వద్ద నిర్మిస్తున్న 33/11 కెవి కొత్త సబ్‌స్టేషన్ కూడా జాతర సమయానికి తప్పకుండా ప్రారంభం కావాలని సూచించారు. “లక్షలాది భక్తులు వచ్చే ఈ జాతరలో ఎటువంటి విద్యుత్ సమస్యలు రాకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, జాతర విజయవంతం కావడానికి విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అందువల్ల ప్రతి పని నాణ్యతతో, సమయానికి పూర్తి కావాలి” అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు ఎస్ఈ ఆనందం, డి.ఈ లు : సదానందం, పురుషోత్తం , ఏడీఈ లు : రాజేష్ , వేణుగోపాల్ , సందీప్ పాటిల్ ఈ ఈ సివిల్ వెంకట్ రామ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల అంకిత బావ బోధన, విద్యార్థులు అద్భుత విజయాలు పొందుతారు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**




**ఖమ్మం, డిసెంబర్ -02, (పీపుల్స్ న్యూస్):**ఉపాధ్యాయుల అంకిత భావం, విద్యార్థుల నైపుణ్యాలు కలిపి ప్రభుత్వ విద్య ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరేందుకు కృషి కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ప్రభుత్వ పాఠశాలల మధ్య పోటీగా నిర్వహించిన పాఠశాల పరిశుభ్రత, నీటి నిర్వహణ, పర్యావరణ సంరక్షణ, విద్యార్థుల్లో స్థిరమైన జీవనశైలి అలవాటు పెంపు పట్ల అద్భుతమైన ప్రతిభ కనబర్చిన ఖమ్మం అర్బన్ లోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల, అయ్యగారి పేట (బాలికలు), మల్లారం, చెన్నూరు, వేపకుంట్ల, చిన్న కోరుకొండి, జల్లేపల్లి, కుర్నవల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ ప్రశంసపత్రాలు అందించి, వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మనకు లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి, ఉపాధ్యాయుల కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని అన్నారు. స్వచ్ఛ హరిత విద్యాలయాల కోసం సర్వేలో పాల్గొని అత్యధిక స్కోర్ పొందిన 8 పాఠశాలలు జిల్లా నుండి ఎంపిక కావడం గర్వకారణమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యా సామర్థ్యం పెంపు చేయడం, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధపెట్టడం అభినందనీయమని అన్నారు. పాఠశాల అత్యున్నత ప్రమాణాలను సాధించి, జిల్లా స్థాయిలో అగ్రస్థానాన్ని దక్కించుకున్న ఆదర్శ పాఠశాలగా ఎదిగి, జిల్లా విద్యా అభివృద్ధి రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, జాతీయ విద్యా విధానంలో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలకు అనుగుణంగా చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి చైతన్య జైని, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ బాజోజు ప్రవీణ్ కుమార్, ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ , ఏఎమ్ఓ ప్రభాకర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి ద్యేయంగా పనిచేస్తా ...

**ప్రజా సేవ చేసే అవకాశం ఇవ్వండి**





**గోదావరిఖని డిసెంబర్ 3 (పీపుల్స్ న్యూస్):**పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల%శీ% బసంత్ నగర్ సర్పంచ్ అభ్యర్థిగా తువ్వ సతీష్ యాదవ్ మంగళవారం రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తువ్వ సతీష్ యాదవ్ మాట్లాడుతూ...తనకు బసంత్ నగర్ గ్రామ ప్రజా సేవ చేసే అవకాశం కల్పించాలని, గ్రామ ప్రజలను కోరారు. అలాగే గ్రామ ప్రజలకు ఎల్లవేళలా తాను అందుబాటులో ఉండి, ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ , గ్రామ అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటానని అన్నారు. తన విజయం తరువాత గ్రామం సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల ఆరోగ్యం శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తానని ,మౌలిక సేవలను మెరుగుపరుస్తానని, ప్రజలందరూ తన విజయంలో పాలుపంచుకొని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి సహకరించాలని కోరారు. ప్రజల మద్దతుతో శుభ పాలన అందించడానికి సిద్ధంగా ఉన్నామని,గ్రామ అభివృద్ధికై పాటు పాడుతానని సతీష్ యాదవ్ తెలిపారు.

# పన్నుల వసూళ్లకు సమానంగా ఏపీకి పంపిణీ



**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో రాష్ట్రాల వారీగా సేకరించిన ప్రత్యక్ష పన్నులు, స్థూల జీఎస్టీ వసూళ్ల మొత్తం రూ.111.75 లక్షల కోట్లు కాగా.. ఆ కాలంలో రాష్ట్రాలకు పన్ను పంపిణీ, ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల రూపేణా కేంద్రం బదిలీ చేసిన మొత్తం రూ.75.12 లక్షల కోట్లు అని కేంద్రం వెల్లడించింది. రాజ్యసభలో సీపీఎం సభ్యుడు జాన్ బ్రిటాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఈ మేరకు సమాధానం ఇచ్చారు. ఏపీ నుంచి రూ.3.32 లక్షల కోట్లు వసూలు కాగా, కేంద్రం ఏపీకి రూ.3.23 లక్షల కోట్లు బదిలీ చేసిందన్నారు. ఏపీలో వసూళ్లకు దాదాపు సమానంగా కేంద్రం నుంచి నిధులు బదిలీ అయ్యాయని పంకజ్ చౌదరి వివరించారు.

# ఆర్థిక కారిడార్ అమరావతి



**అమరావతి :** రాజధాని అమరావతి ఎకనామిక్ కారిడార్‌గా అవతరించబోతోంది. ఇటీవల సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అమరావతి ఎకనామిక్ జోన్‌లో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, కృష్ణా, ఎన్‌టీఆర్, ఏలూరు, త్వరలో ఏర్పడబోయే మార్కాపురం జిల్లాలుంటాయి. ఈ నేపథ్యంలో అమరావతి ఎకనామిక్ కారిడార్‌కు త్వరలోనే రూపకల్పన జరగనుంది. విజన్ ప్రణాళికలు రూపకల్పన జరిగి కార్యరూపం దాల్చితే అమరావతి ఎకనామిక్ కారిడార్ రాష్ట్రానికే తలమానికంగా మారుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా అమరావతి ఎకనామిక్ కారిడార్ కార్యకలాపాల పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రభుత్వం నియమించనుంది. ఈ కారిడార్ రాష్ట్రానికి కేంద్ర బిందువుగా ఉండనున్న దృష్ట్యా ప్రధానంగా ఫైనాన్స్, డీప్ టెక్నాలజీ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) సంస్థలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. రాజధానిలో ఇప్పటికే క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. మరోవైపు అమరావతిలో ఆర్థిక నగరాన్ని నిర్మించేందుకు ఇటీవలే అంకురార్పణ జరిగింది.దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా ఒకే రోజున 15 జాతీయ బ్యాంకులు, బీమా కంపెనీలు రీజినల్ కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశాయి. కంపెనీలు కూడా త్వరలోనే వాటి కార్యాలయాల నిర్మాణాలను ప్రారంభించనున్నాయి.

# వివేకా హత్య కేసు కోర్టు ఏం చెప్పబోతోంది కొనసాగుతున్న హైటెన్షన్



**కడప, డిసెంబరు3 :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో () సమగ్ర దర్యాప్తు జరపాలని సీబీఐ కోర్టులో () ఆయన కూతురు సునీతారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం) న్యాయస్థానం విచారణ చేసింది. ఈ క్రమంలో సునీత వేసిన పిటిషన్‌పై వాదనలు పూర్తి అవడంతో తీర్పును రిజర్వ్ చేసింది సీబీఐ కోర్టు. ఈ నెల 10వ తేదీన తీర్పు వెల్లడించనుంది సీబీఐ కోర్టు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు జరిపించేలా సీబీఐకు న్యాయస్థానం ఆదేశాలు ఇవ్వాలంటూ సునీత న్యాయవాదులు వాదనలు వినిపించారు.తన తండ్రి హత్య కేసులో సమగ్ర దర్యాప్తు జరపకపోతే అసలైన వ్యక్తులు తప్పించుకునే ప్రమాదం ఉందని పేర్కొన్నారు సునీత. ఇదే కేసులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసేలా సీబీఐకి ఆదేశాలు ఇవ్వాలని సీబీఐ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు సునీత తరుపు న్యాయవాది. ఈ కేసులో సమగ్ర దర్యాప్తు జరిపితే ఇప్పటివరకు వెలుగు చూడని సంచలన విషయాలు బయటకు వస్తాయని అభిప్రాయపడ్డారు సునీతారెడ్డి.

# వరంగల్ యూనిట్ ద్వారా ఆకస్మిక తనిఖీలు



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 03, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రభుత్వ నిధులు/వనరుల దుర్వినియోగం జరిగినట్లు గమనించినట్లయితే, ప్రజలు టోల్-ఫ్రీ నంబర్ 14432 ద్వారా విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖకు సమాచారం అందించాలని విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ డైరెక్టర్ జనరల్ అన్నారు. విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్ మెంట్ వరంగల్ యూనిట్ ద్వారా ఆకస్మిక తనిఖీలు ఈ నెల 2 వ తేది నుంచి వరంగల్ యూనిట్ అధికారులు... రవాణా, రాష్ట్ర పన్నుల ,గనుల శాఖ అధికారులతో కలిసి సంయుక్త రూట్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో 29 వాహనాలను అడ్డగించారు .రవాణా శాఖ పన్ను చెల్లించనందుకు సుమారు రూ. 3,40,000/- జరిమానా విధించారు గనుల శాఖ పరిమితికి మించి ఇసుకను రవాణా చేసినందుకు సుమారు రూ. 50,000/- జరిమానా విధించారు .రాష్ట్ర పన్నుల శాఖ ,జీఎస్టీ ఎగవేతకు గాను సుమారు రూ. 2,15,000/- జరిమానా విధించారు .మొత్తం జరిమానా సుమారు రూ. 6,05,000/- .ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడటం, ప్రభుత్వ నిధులు, సహజ వనరుల దుర్వినియోగాన్ని నివారించడానికి విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ కట్టుబడి ఉందన్నారు.

# డ్రైనేజీ సమస్యను నెల రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తాం

## మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్.





**సనత్ నగర్, డిసెంబర్ 03, (పీపుల్స్ న్యూస్ ) :** పద్మారావు నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యను నెల రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పద్మారావు నగర్ లోని మెయిన్ రోడ్ పై నిత్యం డ్రైనేజీ వాటర్ ప్రవహిస్తుండటంతో కాలనీ వాసులు, అపార్ట్మెంట్ వాసులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన బుధవారం గాంధీ హాస్పిటల్ వెనుక గల పద్మారావు నగర్ మెయిన్ రోడ్ పై తిరిగి ఓపెన్ నాలాను పరిశీలించారు. సమస్య గురించి స్థానికులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, స్టామ్ వాటర్ లకు కలిపి ఒక్కటే లైన్ ఉండటం వలన మ్యాన్ హెూల్ పొంగి రోడ్డుపైకి నీరు చేరుతుందని అధికారులు వివరించారు. పద్మారావు నగర్ పార్క్ నుండి పల్స్ హాస్పిటల్ వరకు డ్రైనేజీ, స్టామ్ లైన్ లకు వేరు వేరుగా నూతన లైన్ ల ఏర్పాటు కు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. అదేవిధంగా ఓపెన్ నాలాకు ప్రస్తుతం ఉన్న జాలి సరిగా లేనందున నూతన జాలి ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన లైన్ ఏర్పాటు చేసే వరకు ప్రతిరోజు డీ సిల్టింగ్ చేపట్టేలా పర్యవేక్షించాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ఓపెన్ నాలాలో చెత్త, వ్యర్థాలు వేయవద్దని, వేయడం వలన సమస్యలు కూడా మీకే ఎదురవుతాయని కాలనీ వాసులకు ఆయన చెప్పారు. అదేవిధంగా అభినవ నగర్ లో రోడ్డు గుంతలమయంగా మారిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, నూతన రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాల నివారణకు పలు చోట్ల స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరగా, అవసరమైన ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్ల ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వెంకటాపురం కాలనీలో 40 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పై ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం చేయాలని కాలనీ వాసులు కోరగా, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే లక్ష్యంతోనే తాను నిత్యం నియోజకవర్గ పరిధిలో పర్యటిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే వెంట డిసి డాకు నాయక్, ఈఈ సుబ్రహ్మణ్యం, వాటర్ వర్క్స్ జీఎం వినోద్, డీజీఎం కృష్ణ, పద్మారావు నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, పద్మారావు నగర్ అసోసియేషన్ ప్రతినిధులు బాల్ రెడ్డి, చక్రధర్, కృష్ణారావు, డాక్టర్ రమేష్, జగ్గయ్య, భట్, నాయకులు ఏసూరి మహేష్, శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మీపతి, మహేందర్ గౌడ్, అంబులెన్స్ సురేష్, అబ్బాస్, మహేందర్ తదితరులు ఉన్నారు.

# జగన్ హయాంలో భూ రికార్డులు తారుమారు సీఎం చంద్రబాబు ఫైర్



**తూర్పుగోదావరి జిల్లా, డిసెంబరు3 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. (బుధవారం) తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ప్రసంగించారు సీఎం చంద్రబాబు.వైసీపీ హయాంలో భూములు కబ్జా చేయడానికి 22ఏ విధానం.వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.వ్యవసాయం ద్వారా ఆరు శాతం ఆదాయం.'వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. నదులను అనుసంధానం చేస్తాం. 'జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుస ంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయా లని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థి తుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మంత్రివర్గం నుంచి తొలగించాలి



హైదరాబాద్ : ఏపీ డిప్యూటీ సీఎం పదవికి పవన్ కళ్యాణ్ అనర్హుడని సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కే నారాయణ విమర్శించారు. ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కోనసీమ జిల్లా పర్యటన సందర్భంగా పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టేలా, ఐక్యతకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాలు సాంకేతికంగా విడిపోయినప్పటికీ.. ప్రజలు కలిసే ఉన్నారని నారాయణ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కుమార్తెను ఏపీలోని భీమవరం ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసిన విషయాన్ని గుర్తుచేశారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన తొలిరోజుల్లో తనకు చేగువేరా ఆదర్శమని చెప్పాడని.. ఇప్పుడు సావర్కర్‌ను భుజాన వేసుకుని సనాతన ధర్మం అంటూ తిరుగుతున్నాడని విమర్శించారు. సనాతన ధర్మం కోసం తిరగాలని అనుకుంటే తమకేమీ అభ్యంతరం లేదని.. కాకపోతే రాజకీయాలను వదిలేసి ఆ పనిచేసుకోవాలని హితవుపలికారు.దిష్టి తగిలింది వంటి మాటలు మాట్లాడే సనాతనవాదికి రాజకీయాల్లో ఉండే అర్హత లేదని నారాయణ వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాలకు తగడని పేర్కొన్నారు. తక్షణమే పవన్ కళ్యాణ్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# రైతన్నా మీ కోసం రెట్టింపు చేయడమే లక్ష్యం




**శ్రీ సత్య సాయి :** రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం రూపొందించిన పంచసూత్రాలు ప్రతి రైతు వరకు చేరాలనే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమమే "రైతన్నామీ కోసంఈ అవగాహన కార్యక్రమం ఈ రోజు కదిరి నియోజకవర్గంలోని గాండ్లపెంట మండలం కురుమామిడి పంచాయతీ రెక్కమాను రైతు సేవ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద మాట్లాడుతూ ప్రభుత్వం దీర్ఘకాలిక దూర దృష్టితో రూపొందించిన పంచసూత్రాలు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే లక్ష్యమని తెలిపారు.నూతన విధానాలు, ఆధునిక సాంకేతికత, తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు, పంట భీమా, నీటి వినియోగ సమర్థత వంటి అంశాలను రైతులు అవలంబిస్తే.. వ్యవసాయం మళ్లీ లాభదాయక రంగమవుతుందని పేర్కొన్నారు. రైతు సేవా కేంద్రాలు రైతుల సమస్యలకు పరిష్కార వేదికగా మారాలనేది ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.రైతు కుటుంబాలన్నింటికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా "రైతన్నా మీ కోసం" కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించామని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో నేరుగా రైతు ఇంటికే వెళ్ళి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, రైతు సమస్యలు ప్రభుత్వం దృష్టికి చేరేలా అంకితభావంతో పని చేస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ అధికారులు పంచసూత్రాల్లోని కీలక అంశాలను వివరించారు. ముఖ్యంగా 1. తక్కువ వ్యయంతో అధిక దిగుబడి పద్ధతులు. 2. ఆధునిక సాగు విధానాలు, డ్రిప్‌స్ప్రింక్లర్ టెక్నాలజీ, 3. నాణ్యమైన విత్తనాలు, ఎరువుల అందు బాటు 4. పంటలకు మార్కెట్ హామీ, ధరల స్థిరీక రణ, 5. రైతు భీమా, సహాయక పథకాల ప్రయో జనాలు, వీటి పై విపులంగా రైతులకు సూచనలు ఇచ్చారు.వర్క్‌షాప్‌లో పాల్గొన్న రైతులు ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానాలపై సానుకూల స్పందన వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని అభ్యర్థించారు. పంటల సమస్యలు, కొనుగోలు విధానాలు, పంట నష్ట పరిహారం, నీటి అందుబాటు వంటి అంశాల పై కూడా రైతులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, రైతుసంఘం నాయకులు పెద్ద సంఖ్యలో రైతు సోదరులు పాల్గొని వర్క్‌షాప్‌ను విజయవంతం చేశారు. గ్రామస్థాయిలో రైతుల ఆర్థిక స్థితి మెరుగుపరచడం లక్ష్యంగా చేపట్టిన "రైతన్నా%ొ% మీ కోసం" రైతుల్లో చైతన్యాన్ని పెంపొందిస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# శ్రీశైలం దేవస్థానం మరో కీలక నిర్ణయం వారికి ఉచిత స్పర్శ దర్శనం



**నంద్యాల, డిసెంబరు3 :** శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇరుముడి కలిగిన శివస్వాములకు మాత్రమే ఉచిత స్పర్శ దర్శనం కల్పించాలని నిర్ణయించింది. భక్తుల రద్దీ నేపథ్యంలో ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్పర్శ దర్శనాన్ని రద్దు చేసింది దేవస్థానం. శివస్వాములకు మాత్రమే విడతల వారీగా స్పర్శదర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఈనెల 7వ తేదీ వరకు సాధారణ భక్తులకు స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి ఇచ్చింది.ఆన్‌లైన్ ద్వారా భక్తులు భారీగా స్పర్శదర్శనం కోసం నమోదు చేసుకుంటున్నారు. భక్తులు భారీగా తరలివస్తుండటం, మరోవైపు శివస్వాములు కూడా మాల తీయడానికి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి రావడంతో స్పర్శ దర్శనానికి సమయం పడుతోంది. ఈ క్రమంలోనే ఇరుముడి కలిగిన శివస్వాములకు మాత్రమే స్పర్శ దర్శనం కల్పించాలని దేవస్థానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.అయితే, భక్తులకు అల్పాహారాలు, తాగునీరు, తదితర వసతులను ఎప్పటికప్పుడు కల్పిస్తున్నారు. ఈ మేరకు ఆలయ అధికారులు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## బీజేపీ రాష్ట్ర చీఫ్ ఆసక్తికర కామెంట్స్



**చెన్నై:** వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ విజయాన్ని సాధిస్తుందని, అన్నాడీఎంకే తప్పకుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ స్పష్టం చేశారు. మదురైలో ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, మతవాదాన్ని గట్టిగా నమ్ముతున్న బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నందు వల్ల అన్నాడీఎంకే ప్రభుత్వం ఏర్పడదని డీఎంకే అసత్యప్రచారాలు చేస్తోందని,వాస్తవానికి రాష్ట్రంలో కమలం పార్టీ అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమిలో ఉన్న అన్నాడీఎంకే ప్రభుత్వం ఏర్పడాలని తాము ఆశిస్తున్నామని, పలు చీలికలుగా విడిపోయిన ఆ పార్టీకి మళ్లీ పూర్వవైభవం వస్తుందన్నారు. మాజీ బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు అన్నామలై ఎట్టి పరిస్థితుల్లోనూ కొత్తగా పార్టీ ప్రారంభించబోరని, ఆయన బీజేపీతో సన్నిహితంగానే ఉన్నారన్నారు.

## విజయ్ రోడ్‌షోకు అనుమతి నిరాకరణ



'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధ్యక్షుడు విజయ్() ఈ నెల 5వ తేదీ పుదుచ్చేరి()లో చేపట్టదలచిన రోడ్‌షోకు పోలీసులు అనుమతి నిరాకరించారు. టీవీకే వినతిపత్రాన్ని పరిశీలించిన ఐజీ అజిత్‌కుమార్‌సింగ్ అనుమతి నిరాకరిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపట్ల టీవీకే శ్రేణులు, విజయ్ అభిమానులు తీవ్ర నిరాశతో వున్నారు. ఈ నేపథ్యంలో పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్ సెల్వం పోలీసుల వైఖరిని సమర్థించారు.విజయ్‌కు అనుమతివ్వకపోవడం మంచిదేనని వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ.. చిన్ననగరమైన పుదుచ్చేరిలో రోడ్‌షో నిర్వహిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని, తమిళనాడులో లాగా ఇక్కడ పెద్దరోడ్లు లేవన్నారు. అవసరమైతే విజయ్ ప్రైవేటుగా ఓ మైదానాన్ని ఎంపిక చేసి అందులో సభ జరుపుకోవడం తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.

## ఢిల్లీ కళాశాలలకు బాంబు బెదిరింపులు



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ లో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. నగరంలోని రెండు కళాశాలలకు బుధవారం ఉదయం బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు అక్కడికి చేరుకొని తనిఖీలు చేపట్టారు.ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన రెండు కళాశాలలకు బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. నార్త్ క్యాంపస్‌లోని రాంజాస్ కళాశాల, కల్కాజీలోని దేశ్‌బంధు కళాశాలకు ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన కళాశాల యాజమాన్యాలు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులను, సిబ్బందిని బయటకు పంపి సోదాలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ ఐదుగురు మావోయిస్టుల మృతి



**ఛత్తీస్‌గఢ్ :** రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో బుధవారం భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా భద్రతా బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. పశ్చిమ బస్తర్ డివిజన్ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి.మన్యంలో టెన్షన్ వాతావరణం.మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్లు జిల్లాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ప్రస్తుతం మన్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల మారేడుమిల్లి ప్రాంతంలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్ల ప్రభావం ఇంకా తగ్గలేదు. ఇలాంటి సమయంలో మంగళవారం నుంచి మావోయిస్టు పార్టీకి చెందిన పీఎల్‌జీఏ వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. దీంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు సరిహద్దులో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోననే ఆందోళన కొనసాగుతోంది.

# పాక్ ఆరోపణలపై భారత్ కౌంటర్- శ్రీలంకకు గడువు తీరిన పదార్థాలు పంపి దాయాది నవ్వులపాలు



దిత్వా తుపాను ప్రభావంతో కష్టాల్లో ఉన్న శ్రీలంకకు పంపే మానవతాసాయం విమానాలపై పాకిస్థాన్? చేస్తున్న విమర్శలను భారత్ తిప్పికొట్టింది. సహాయక పదార్థాలతో శ్రీలంకకు వెళ్తున్న విమానానికి భారత్ అనుమతి ఇవ్వలేదంటూ పాకిస్థాన్ ఆరోపణలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఖండించారు. పాకిస్థాన్ ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని తెలిపారు. పాకిస్థాన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఆయన, భారత వ్యతిరేక ప్రచారంలో ఇదొకటని అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్? చేసిన విజ్ఞప్తిని కేవలం కొన్ని గంటల్లోనే పరిష్కరించమని తెలిపారు. 2025 డిసెంబర్ 1 మధ్యాహ్నం ఒంటిగంటకు విజ్ఞప్తి చేయగా, మానవతా సాయం దృష్ట్యా అదే రోజు సాయంత్రం 5. 30 గంటలకు అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు. ప్రకృతి విపత్తుల సమయంలో శ్రీలంకకు మద్దతుగా నిలవడంలో భారత్ ఎప్పుడూ అండగా ఉంటుందని మరోసారి తెలిపారు. కాగా, శ్రీలంకకు పంపే విమానాలకు ఎయిర్ క్లియరెన్స్ ఇవ్వకుండా 60 గంటల పాటు ఆపేసిందని పాకిస్థాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. సహాయార్థం గడువు తీరిన పదార్థాలు పంపిన పాక్‌మరోవైపు దిత్వా తుపాను ప్రభావంతో కష్టాల్లో ఉన్న శ్రీలంకకు సహాయంగా గడువు తీరిన పదార్థాలు పంపి పాకిస్థాన్ నవ్వుల పాలయింది. కొలంబోకు పంపించే ప్యాకేజీలకు సంబంధించిన ఫోటోలను పాక్ హైకమిషన్ స్వయంగా సోషల్ మీడియాలో పంచుకుంది. ఆ చిత్రాలను పరిశీలించగా ప్యాకెజీలపై 10 వ తేదీ 2024తో వాటి గడువు ముగిసినట్టు లేబుల్ కనిపించింది. వీటికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గడువు తీరిన పదార్థాలను సహాయార్థం ఇచ్చినందుకు సోషల్ మీడియాలో పాక్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ చర్యల ద్వారా శ్రీలంకను పాక్ అవమానపరిచిందని నెటిజన్లు మండిపడ్డారు. శ్రీలంక అధికారులు కూడా ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారంపై ఇప్పటివరకూ పాకిస్థాన్ స్పందించలేదు.శ్రీలంకలో 465కు చేరిన తుపాను మృతుల సంఖ్యమరోవైపు శ్రీలంకలో దిత్వా తుపాను మృతుల సంఖ్య 465కు చేరింది. ఈ విపత్తులు, వరదల ధాటికి మరో 366 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. రాబోయే రోజుల్లో అనేక ప్రాంతాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉందని సూచించారు. సుమారు 3లక్షల మంది చిన్నారులపై ఈ తుపాను తీవ్ర ప్రభావం చూపినట్లు యునిసెఫ్ అంచనా వేసింది. తుపాను కారణంగా వరదలతో శ్రీలంకలో అల్లకల్లోలం కాగా, పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి భారీ నష్టం వాటిల్లింది. సహాయ, పునరుద్ధరణ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే అనేక దేశాలు శ్రీలంకకు మానవతా సహాయం, సరకులు పంపుతున్నాయి. భారత్ సైతం శ్రీలంకకు మానవతా సహాయం కోసం ఆపరేషన్ సాగర్ బంధు చేపట్టింది. వాయు, సముద్రం మార్గంలో 53 టన్నుల సరకులు పంపింది భారత్. అత్యవసర సమయాల్లో భారత్ ప్రముఖ పాత్ర పోషించిందని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్సనాయకే కార్యాలయం ప్రకటించింది. క్లిష్ట సమయంలో శ్రీలంక ప్రజలకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా పేర్కొంది.

# విమాన ప్రయాణాల కోసం రోజుకు రూ.21 లక్షలు ఖర్చు చేస్తున్న మధ్యప్రదేశ్ ప్రభుత్వం



**భోపాల్:** విమానాలు, హెలికాప్టర్లలో ప్రయాణం కోసం మధ్యప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఖర్చు చేస్తున్నది. విమానయాన బిల్లు రోజుకు రూ.21 లక్షలకు చేరింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ మండిపడింది. మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రతాప్ గ్రేవాల్, పంకజ్ ఉపాధ్యాయ్ లేవనెత్తిన ప్రశ్నలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. 2021 జనవరి నుంచి 2025 నవంబర్ వరకు ప్రైవేట్ విమానాలు, హెలికాప్టర్ల అద్దెల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.290 కోట్లు ఖర్చు చేసింది. ఈ ఏడాది ఇప్పటి వరకు ప్రైవేట్ వైమానిక ఆపరేటర్లకు అత్యధికంగా రూ. 90.7 కోట్లు చెల్లించింది.కాగా, జనవరి 2024 నుంచి నవంబర్ 2025 వరకు ప్రైవేట్ విమానాలు, హెలికాప్టర్ల అద్దెల కోసం మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూ.143 కోట్లు ఖర్చు చేసింది. సుమారు 23 నెలల్లో నెలకు దాదాపు రూ. 6.2 కోట్లు లేదా రోజుకు సగటున రూ. 20–21 లక్షలు వ్యయం చేసింది. దీనికి ముందు మూడు ఏళ్లల్లో 2021 జనవరి నుంచి 2023 డిసెంబర్ వరకు ప్రభుత్వం రూ.147 కోట్లు ఖర్చు చేసింది. అంటే నెలకు దాదాపు రూ. 4.1 కోట్లు లేదా రోజుకు సగటున రూ.13 నుంచి రూ.14 లక్షలు వ్యయమైంది.మరోవైపు 2019లో మధ్యప్రదేశ్ రాష్ట్ర విమానాల అద్దె వ్యయం ఏటా రూ.1.63 కోట్లు ఉన్నది. అయితే 2025 నాటికి అది రూ.90.7 కోట్లకుపైగా పెరిగిందని సీఎం మోహన్ యాదవ్ అంగీకరించారు. కోవిడ్ తర్వాత పర్యాటకంతోపాటు విమానాల డిమాండ్ పెరుగడం, లోక్‌సభ ఎన్నికలు, ఇంధనంతోపాటు నిర్వహణ ఖర్చులు తీవ్రంగా పెరుగడం వంటి కారణాల వల్ల అద్దె రేట్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం సవరించింది. దీంతో ప్రైవేట్ విమానం, హెలికాప్టర్ ఛార్జీలు 20–30 శాతం పెరిగాయి. 2022–23లో గంటకు రూ.4.45 లక్షలుగా ఉన్న ధరలు 2024లో రూ.5.70 లక్షలకు పెరిగాయి. కొన్ని సంస్థల హెలికాప్టర్ ధరలు గంటకు రూ.5.29 లక్షలకు చేరుకున్నాయి.2021 మేలో కూలిపోయిన ఆ రాష్ట్ర ప్రభుత్వ విమానం గ్వాలియర్ ఎయిర్‌బేస్‌లో నిలిచిపోయింది. నాలుగేళ్లుగా మరమ్మతులు చేపట్టలేదు. దీంతో ప్రైవేట్ విమానయాన సం స్థలపై ఎక్కువగా ఆధారపడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. దీని ఫలితంగా ఖర్చులు పెరుగుతున్నాయని వెల్లడించింది. అయితే గ్రౌండ్ చేసిన ప్రభుత్వ విమానాలకు నాలుగేళ్లుగా ప్రభుత్వం ఎం దుకు మరమ్మతులు చేపట్టలేదని ప్రతిపక్ష కాంగ్రెస్ ప్రశ్నించింది. గత 20 ఏళ్లలో రాష్ట్ర అప్పు 16 రెట్లు పెరిగి రూ. 20,000 కోట్ల నుంచి రూ. 4.64 లక్షల కోట్లకు పెరుగడంపై ఆందోళన వ్యక్తం చేసింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు ఏటా రూ. 27,000 కోట్లు వడ్డీకే చెల్లిస్తుండటంపై అసెంబ్లీలో మండిపడింది.

# సంచార్ సాథీతో సైబర్ ఫ్రాడ్‌ల నుంచి రక్షణ



**న్యూఢిల్లీ:** సైబర్ మోసాల బారిన పడకుండా నిరోధించే ఏకైక మార్గం 'సంచార్ సాథీ' అప్లికేషన్ అని అని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారంనాడు తెలిపారు. భారత్‌లో విక్రయించే ఫోన్లలో ఈ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేసి ఇవ్వాలనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలపై విపక్షాలు ఆందోళన వ్యక్తం చేయడం, ఇది ప్రజల వ్యక్తిగత జీవితాలపై నిఘా పెట్టడమే అవుతుందని అభ్యంతరాలు చెబు తున్న నేపథ్యంలో మంత్రి తాజా వివరణ ఇచ్చారు. 'స్నూపింగ్ యాప్ అని చెబుతున్న ఎవరికైనా ఒక మాట చెప్పదలచుకున్నాను. దయచేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి. మీఅంతగా మీరు క్షుణ్ణంగా పరిశీలించండి. సైబర్ నేరాలను నిరోధించేందుకు చాలా తక్కువ మార్గాలు ఉన్నారు. నా అభిప్రాయంలో సైబర్ నేరాలను నిరోధించేందుకు ఇదొక్కటే మార్గం. యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరా కాదా అనేది వేరే విషయం. తమ ఆదేశాలను పునఃపరిశీలిస్తామని ప్రభుత్వం, సింధియా వివరణ ఇచ్చారు. విద్యాధికుల సమాచారం సేకరించడం, దానిని పేదలు, వృద్ధులకు సాయపడేందుకు ఉపయోగించడం ఈ యాప్ లక్ష్యం' అని చంద్రశేఖర్ చెప్పారు.20 కోట్ల వెబ్‌సైట్ హిట్లుఅన్ని వాడుకభాషల్లోనూ యాప్ పనిచేస్తుందని మంత్రి తెలిపారు. సంచార్ సాథీ వెబ్‌సైట్‌ను ఒకసారి చూసినట్టయితే ఈ వెబ్‌సైట్‌కు 20 కోట్ల వెబ్‌సైట్ హిట్లు వచ్చాయని, 1.4 కోట్ల మంది ఇప్పటికే ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించారు. యాప్ స్టోర్‌లో కనిపించడానికి ముదు యాపిల్, గూగుల్ సైత యాప్‌ను వెరిఫై చేసినట్టు తెలిపారు. ఎవరైనా యాప్ వద్దనుకుంటే దాన్ని డిలీట్ చేయవచ్చని, అయితే యాప్ ఆలోచన మంచిదని, ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మంత్రి సూచించారు

## విపక్షాల నిరసనలతో- సంచార్ సాథీ యాప్ పై వెనక్కి తగ్గిన కేంద్రం




సంచార్ సాథీ యాప్ ప్రీ ఇన్‌స్టాలేషన్‌పై కేంద్ర ప్రభుత్వం వెనక్కు తగ్గింది. మొబైల్ ఫోన్లలో దీనిని ముందుగానే ఇన్?స్టాల్? చేయడం తప్పనిసారి కాదని స్పష్టం చేసింది. ఈ యాప్? వల్ల వ్యక్తిగత సమాచార గోప్యతకు భంగం ఏర్పడుతుందంటూ విపక్షాలు తీవ్ర నిరసన చేపట్టిన నేపథ్యంలో కేంద్రం వెనక్కుతగ్గక తప్పలేదు.ఇంతకు ముందు సంచార్ సాథి యాప్‌తో నిఘా పెట్టేందుకు అవకాశమే లేదని కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. కొత్త డివైజ్‌లలో సంచార్ సాథి యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ స్మార్ట్ ఫోన్ తయారుదారులను కోరటంపై దుమారం రేగడంతో కేంద్ర మంత్రి లోక్?సభలో ఈ వివరణ ఇచ్చారు. అది ప్రజల రక్షణకు సంబంధించి యాప్ అని, ఆ యాప్‌తో నిఘా పెట్టడం సాధ్యం కాదని లోక్‌సభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో మంత్రి సింధియా సమాధానం ఇచ్చారు. తమను తాము కాపాడుకునే శక్తి ప్రజలకు ఇవ్వాలని ప్రభుత్వం కోరుకుంటున్నట్లు చెప్పారు.సంచార్ సాథి యాప్‌ను తప్పనిసరిగా కొత్త మొబైల్ ఫోన్లలో ప్రీ-ఇన్‌స్టాల్ చేయాలని, పాతవాటిలో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలని మొబైల్ ఫోన్ తయారీదారులను ఆదేశిస్తూ నవంబర్ 28న కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాదు యాప్? ఫంక్షన్స్? ఆపడానికి, రిస్ట్రిక్ట్ చేయడానికి వీలు లేకుండా చేయాలని ఆదేశించింది. ఫోన్ల తయారీదారులతోపాటు, దిగుమతిదారులు కూడా ఈ నిబంధనను పాటించాలని స్పష్టం చేసింది. కేవలం 90 రోజుల్లోగా దీనిని అమలు చేయాలని పేర్కొంది.మొబైల్? ఫోన్లలో సంచార్? సాథీ యాప్?ను తప్పనిసరి చేయడంపై విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాలపై నిఘా ఉంచడానికి చేస్తున్న ప్రయత్నమని విమర్శించాయి. ముఖ్యంగా కాంగ్రెస్?, ఆమ్? ఆద్మీ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. మోదీ సర్కార్? తీరును కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దుయ్యబట్టారు. ప్రభుత్వం ప్రజల గొంతు నులిమే ప్రయత్నం చేస్తోందని అన్నారు.

# అతను భారత్‌తో యుద్ధం కోరుకుంటున్నాడు



**పాకిస్థాన్ :** మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సోదరి అయిన అలీమా ఖాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ భారత్‌తో యుద్ధం కోరుకుంటున్నాడని, యుద్ధం కోసం తహతహలాడుతున్నాడని అన్నారు. తన సోదరుడు ఇమ్రాన్ మాత్రం పొరుగుదేశంతో స్నేహపూర్వక సంబంధాల కోసం ప్రయత్నాలు చేశాడని చెప్పారు.ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అలీమా ఖాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. మునీర్‌ను ఇస్లామిక్ ఛాందసవాదిగా అభివర్ణించారు. ఇమ్రాన్ స్వేచ్ఛావాది అని చెప్పారు. ఈ సందర్భంగా మే నెలలో భారత్–పాక్ మధ్య యుద్ధానికిగల కారణం గురించి ప్రశ్నించగా.. ఆమె మునీర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సందర్భం వచ్చినప్పుడల్లా మునీర్ భారత్‌తో ఘర్షణలకు దిగుతాడని, ఇది భారత్‌తోపాటు దాని మిత్ర దేశాలకు కూడా నష్టమేనని అన్నారు.పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైల్లోనే మృతిచెందారని పెద్దఎత్తున ప్రచా రం జరిగిన నేపథ్యంలో ఆయన మరో సోదరి ఉజ్మా ఖానుమ్ ఇమ్రాన్‌ను మంగళవారం కలిశారు. సమావేశం అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇమ్రాన్ జైల్లో సురక్షితంగానే ఉన్నారని, అయితే ఆయనను మానసికంగా వేధిస్తున్నట్లు చెప్పారని ఆరోపించారు. తాను జైలు శిక్ష అనుభవించడానికి ఆసిమ్ మునీర్ కారణమని ఇమ్రాన్ తనతో చెప్పాడని తెలిపారు.

# ఎన్నికల సంస్కరణలపై చర్చించే దమ్ముందా



పార్లమెంట్ బృహత్తర బాధ్యతను నిర్వహించాల్సిన సమయం వచ్చింది. సమగ్ర ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. దీనిపై పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలి. అప్పుడే ఎన్నికల సంస్కరలప చర్చకు అర్థం ఉంటుంది. రాజ్యాంగం గురించి గొప్పగా మాట్లాడుతున్న వారు అప్పుడు రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల సంఘంపై విమర్శలు చేయకుండా చూడాలి. అలా చేస్తే శిక్షార్హులు అయ్యేలా చేయగలగాలి. సర్‌పై చర్చకు అనుమతించినందున పార్లమెంటులో ఈ అంశాలన్నీ చర్చించాలి. అనేకానేక అంశాలు చర్చ చేయాలి. దేశానికి గుదిబండగా మారిన గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థ, ఒకే వ్యక్తి వరుసగా చట్టసభలకు ఎన్నికవ్వడం, డబుల్ పెన్షన్లు పొందడం వంటివన్నీ ఈ ఎన్నికల సంస్కరణలపై జరిగే చర్చలో భాగం కావాలి. అప్పుడే ప్రభుత్వ చిత్తశుద్ధి కూడా బయట పడుతుంది. అలాగే విపక్షాల నిజాయితీ కూడా ప్రజలకు తెలుస్తుంది. ఎన్నికల సంస్కరణలపై తూతూ మంత్రంగా చర్చించకుండా ఈ అంశాలను చర్చించాలి. విపక్షాల సూచనలనలు పరిగణించాలి. అంతా కలసి సమగ్ర ఎన్నికల విధానం రూపొందించాలి. అలాగే ఇటీవల పదవీ విరమణ చేస్తూ..సుప్రీం ప్రధాన న్యయామూర్తి బిఆర్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను కూడా చర్చించాలి.ఎస్సీల్లో క్రిమీలేయర్ వర్తింప చేయాలన్న సూచనలు సభముందు చర్చించాలి. ఇకపోతే... ఇంతగా టెక్నాలజీ పెరిగినా..దానిని కేంద్ర ఎన్నికల సంఘం వినియోగించుకోవడం లేదేమో అని అనిపిస్తోంది. ఓటర్ల జాబితా మొదలు, ఓటరు నమోదు ప్రక్రియన సులువుగా చేయడం, లేని ఓట్లను తొలగించడం అన్నది సులువుగా జరగాలి. కానీ అలా జరగడం లేదనడానికి సర్ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలు రుజువు చేస్తున్నాయి. ఇటీవల ఉడాయ్ 2కోట్ల ఆధార్ కార్డులన నంబర్లను తొలగించింది. ఎక్కడా గందరగోళ రాలేదు. కాన ఓటు వషయంలో మాత్రం గందరగోళం ఏర్పడుతోంది. పక్కాగా ఓటు నమోదు, జాబితా రూపకల్పన, ఓటు అడ్రస్ మార్చుకోవడం అన్నది కంప్యూటర్ ముందు కూర్చుంటే అయిపోవాలి. నకిలీ ఓటు నమోదయితే కఠిన శిక్షలు అమలు కావాలి. మనదేశంలో తప్పులకు కఠిన శిక్షలు లేకపోవడం వల్లనే నేరాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం ఈ తరహాలో ఆలోచన చేయాలి. ఓటును ఆధార్‌తో అనుసంధానం చేయడమే గాకుండా పక్కా ఓటరు కార్డు, జాబితాను రూపొందించాలి. సర్ లాంటి ప్రక్రియను ప్రతి ఎన్నికలకు ముందు జరపాలి. దొంగ ఓట్లను, చనిపోయిన వారి ఓట్లను నిరంతరం తొలగించేలా వ్యవస్థను రూపొందించాలి. ఇకపోతే భారత ఎన్నికల సంఘం 12 రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్, దాని అమలు విధానం సర్వత్రా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో భవిష్యత్‌లో ఇలాంటి వివాదాలు రాకుండా పక్కాగా లక్ష్యాలను నిర్దేశించేలా పార్లమెంట్ చట్టాలను ఆమోదించాలి. కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌తోపాటు గుజరాత్‌లో సర్‌పై వివాదాలు రాకుండా చేయగలగాలి. ఇకపోతే బిఎల్‌ఓల మృతి వార్తలను దీనికి ఆపాదిస్తూ అసలు వ్యవస్థ పనిచేయకుండా చేయాలన్న మమతా బెనర్జీ లాంటి వారికి గట్టిగా సమాధానం చెప్పాలి. బీహార్‌లో ప్రారంభమైన ఎస్ఐఆర్ పక్రియ రాజ్యాంగబద్ధతపై సుప్రీంకోర్టు విచారించింది. ఇసి నుంచి వివరాలు తీసుకుంది. అయినా వివాదాలు సృష్టించేందకు విపక్షాలు చేస్తున్న ప్రయత్నాలు సరికాదు. ఇది రాజ్యాంగ విధులను అడ్డుకోవడం తప్ప మరోటి కాదు. ఓటర్లు బూత్ లెవల్ అధికారుల ద్వారా అందజేయ బడిన ఎన్యూమరేషన్ ఫారాలను నింపి, తమ వివరాలను 2002-2005 నాటి ఓటర్ల జాబితాలతో సరిపోల్చాలి. 12 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎక్కువ మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశామని ఇసిఐ చెబుతున్నది. నిజమైన ఓటర్లు నింపాదిగా ఉండవచ్చు. వచ్చే నెలలో విడుదల కాబోయే ముసాయిదా జాబితాల్లో నమోదుకి అవసరమైన పత్రాలపై కూడా గందరగోళం లేకుండా చూడాలి. ఇంటింటికీ వెళ్లాలని చెప్పిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్తాయిలో బిఎల్‌వోలు పనిచేయాలి. పక్కాగా సమాచారం సేకరించాలి. ప్రతి ఓటరూ పాత రికార్డులు లేదా ఇసిఐ పేర్కొన్న పత్రాల ఆధారంగా తన చెల్లుబాటు నిరూపించాలి. సవరించిన జాబితాల్లో తప్పుడు నమోదు సమస్యలను కూడా పరిశీలించడం ద్వారా ఎక్కడా ఎలాంటి అపోహలకు తావులేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదే. సార్వత్రిక వయోజన ఓటుహక్కును పరిరక్షించేందుకు, సాంకేతిక ఆధారిత డీ డూప్లికేషన్ తోపాటు, మరింత ఓర్పుతో ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేసే పద్ధతిని ఇసిఐ ఎంచుకోవాలి. ప్రధానంగా టెక్నాలిజితీ నకిలీ ఓట్లకు చెక్ పెట్టవచ్చు. ఎఐ వినియోగం పెంచుకోవాలి. వయోజనులందరికీ ఓటుహక్కు పరిరక్షణ కంటే మరో ధర్మం ఉండరాదు. ఎన్నో సంవత్సరాలుగా ఓటర్ల జాబితాల్లో ఉన్న పౌరులు తమ అర్హతను నిరూపించుకోవాల్సిన పరిస్థితి రాకుండా చూడాలి. ఖచ్చితమైన నమోదు బాధ్యతను కేంద్ర ఎన్నికల సంఘం పాటించాలి. అంతేగాక గందరగోళానికి దారితీసేలా చర్యలు ఉండరాదు. ఈ క్రమంలో కేంద్రం కూడా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. ఓటరు నమోదు అన్నది వ్యవస్థీకృతం కావాలి. పక్కాగా ఓటు నమోదు సాగాలి. ఎన్నికల సంస్కరణలపై చర్చలో ఇలాంటి అంశాలను అన్నింటినీ చర్చించాలి. విపక్షాల సూచనలను కూడా పరిగణలోకి తీసుకోవాలి. దేశం అభివృద్ధి చెందాలంటే పక్కా ఓటు నమోదు వ్యవహారం ఉండాలి.

# అడ్డూ అదుపులేని వెండి ధరలు



### వేలల్లో పెరుగుతూ బంగారానికి సవాల్

### రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరిక

**న్యూఢిల్లీ,డిసెంబర్3:** వెండిధరలు అదరగొడుతున్నాయి. బంగారంతో నాకేంటి పోటీ అన్నట్లుగా అమాంతంగా పెరుగుతున్నాయి. పెరగడమే తప్ప తగ్గడం లేదు. సరిగ్గా ఏడాది క్రితం వెండి ధర కిలో తొలిసారి లక్ష రూపాయలు దాటితే అంతా అబ్బో అనుకున్నారు. కానీ, ఇప్పుడు అదే వెండి పసిడికి ఏమాత్రం తక్కువ కానంటోంది. పట్టపగ్గాల్లేకుండా దూసుకెళుతోంది. దేశీయంగా కిలో వెండి రూ.1.84 లక్షల వద్ద సరికొత్త రికార్డు గరిష్ఠాలను నమోదు చేసింది. అటు పసిడి సైతం రూ.1.30 లక్షల పైనే పలుకుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ధర పెరగడానికి తోడు, రూపాయి విలువ పతనం కావడమూ ఈ లోహాల ధరల పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. వెండి అత్యధికంగా రూ.3,126 పెరిగి రూ.1,84,727 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. బుధవారం డాలరుతో రూపాయి మారకం విలువ 90 మార్కు దాటింది. దీంతో దేశీయంగా వీటి ధరలు పెరిగాయి. దీనికితోడు యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు పెరుగుదలకు కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయ విపణిలో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,204 వద్ద ట్రేడవుతోంది. వెండి ఔన్సు 57.90 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. కిలో వెండి రూ.1.83 లక్షలుగా ఉంది. గతంలో దేవుళ్ల బొమ్మలు, పూజా సామగ్రి, సంపన్నుల ఇళ్లల్లో పళ్లాలు, గ్లాసులకు వెండిని దేశీయంగా వినియోగించేవారు. కొవిడ్ తర్వాత పరిస్థితులు మారాయి. పారిశ్రామికంగా వెండి వినియోగం పెరిగింది. సౌర విద్యుత్ రంగం, విద్యుత్ కార్లు, మొబైల్స్ తదితర రంగాల నుంచి దీనికి డిమాండ్ పెరిగింది. దీనికితోడు చిన్న మదుపరులు పెట్టుబడి కోసం వెండిని కొనడం ప్రారంభించారు. ద్రవ్యోల్బణాన్ని తట్టుకునే శక్తి బంగారంతో పాటు వెండికీ ఉందని చెబుతుండటంతో, మదుపరుల్లో ఆసక్తి పెరుగుతోంది. దీంతో ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెడుతున్నారు.

# 13 మంది కుటుం సభ్యలను కాల్చివేత



### హంతకుడికి బహిరంగ మరణం

### బాలుడితో కాల్చి చంపించిన అఫ్టాన్ పోలీసులు

**కాబూల్,డిసెంబర్3:** తాలిబాన్ పాలిత అఫ్గానిస్తాన్‌లోని కోస్ట్ ప్రాంతంలో ఒక సంచలన ఘటన చోటుచేసుకుంది. ఒక హంత కుడికి బహిరంగ శిక్ష అమలు చేయడంలో షాకింగ్ పనిచేశారు ఆఫ్ఘాన్ పోలీసులు. ఒకే ఫ్యామిలీకి చెందిన 13 మందిని దారు ణంగా హత్య చేసిన నిందితుడు మంగల్‌ను, 13 ఏళ్ల బాలుడు చేత కాల్చి చంపించారు. శిక్షను స్థానిక స్పోర్ట్స్ స్టేడియంలో 80 వేల మంది ప్రజల ముందు అమలు చేశారు. అఫ్ఘాన్ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ 'ఖిసాస్' అంటే ప్రతీకార శిక్ష జరిగి ంది. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం, మంగల్ 10 నెలల క్రితం అలీ షిర్ టెరెజియో జిల్లాల్లో నివశించే అబ్దుల్ రహ్మాన్.. అతని కుటుంబంలోని 12 మందిని తుపాకీతో కాల్చి చంపాడు.ఈ హత్యలకు అతనికి జీవిత ఖైదు శిక్ష పడింది. శిక్ష అమలు సమ యంలో తాలిబాన్ అధికారులు కుటుంబంలో బతికున్న బాలుడు అబ్దుల్ రహ్మాన్ మంగల్‌కు క్షమాభిక్ష పెడతావా అని అడిగారు.. కానీ బాలుడు నిరాకరించడంతో, అతనికి తుపాకీ ఇచ్చి మం గల్‌పై మూడు రౌండ్ల కాల్పులు జరిపించారు. ఈ సంద ర్భంగా స్టేడియం భిడ్డు 'అల్లాహు అక్బర్' నినాదాలతో దద్ధరిల్లింది. కోస్ట్ పోలీస్ ప్రతినిధి ఈ ఘటనను ధృవీకరించారు. తాలిబాన్ పాలితంలో షరియా చట్టం కింద ఇలాంటి బహిరంగ శిక్షలు పెరుగుతున్నాయి. అయితే, అంతర్జాతీయ సమాజం ఈ శిక్షను 'అమానవీయమైనది, అత్యంత క్రూరమైనది' అని ఖండిస్తోంది.

# మరింతగా క్షీణించిన రూపాయి




**ముంబై,డిసెంబర్3:** యుఎస్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఉదయం ట్రేడింగ్‌లో 6 పైసలు తగ్గి చరిత్రలో తొలిసారిగా 90.02కి చేరుకుంది. గ్రీన్‌బ్యాక్‌తో పోలిస్తే 89.96 వద్ద ప్రారంభమైన రూపాయి, రికార్డు స్థాయిలో 90.15కి చేరుకుంది. తరువాత కొంత కోలుకుని 90.02 వద్ద ట్రేడవుతోంది. ఇది దాని మునుపటి ముగింపు కంటే 6 పైసలు తగ్గింది. బ్యాంకులు అధిక స్థాయిలో యుఎస్ డాలర్లను నిరంతరం కొనుగోలు చేయడం, ఎఫ్ఐఐ ఇన్‌ఫ్లోలు కొనసాగడం దీనికి కారణమని చెబుతున్నారు. దేశీయ స్టాక్ మార్కెట్లలో, సెన్సెక్స్ 165.35 పాయింట్లు తగ్గి 84,972.92కు, నిఫ్టీ 77.85 పాయింట్లు తగ్గి 25,954.35కు చేరుకుంది. రూపాయి క్షీణత అకస్మాత్తుగా సంభవించలేదు. ఇది 2025 అంతటా క్రమంగా తగ్గుతూ వచ్చింది. అప్పుడప్పుడు తిరిగి పుంజుకునే సంకేతాలు వచ్చినప్పటికీ కొనసాగలేకపోయింది. 2025 ప్రారంభంలో రూపాయి బలహీనపడటం ప్రారంభమైంది. 2025 జనవరి మధ్య నాటికి, రూ.86.70కి పడిపోయింది. మార్చి 10న 30 పైసలు తగ్గి సుమారు రూ.87.25కి చేరుకుంది. సెప్టెంబర్‌లో ఇది ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరుకుంది. దాదాపు రూ.88.79కి చేరుకుంది. నవంబర్ 21న రూ.89.49కి పడిపోయింది. నవంబర్ చివరిలో ఇది కోలుకునే సంకేతాలను చూపించింది. కొన్ని రోజుల్లో రూపాయి రూ.89.26- రూ.89.28 మధ్య ట్రేడవుతూ నిలిచింది. కానీ దీనిని నిలబెట్టుకోలేకపోయింది. డిసెంబర్ నాటికి ఇది 90 దాటి దిగువకు పడిపోయింది.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఎంపిల ఆందోళన




**న్యూఢిల్లీ,డిసెంబర్3:** మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా బుధవారం ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంటు ఆవరణలో నిరసన చేపట్టారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఇండియా బ్లాక్ ఎంపీలు పాల్గొన్నారు. 'కార్పొరేట్ జంగిల్ రాజ్‌కి నో కార్మిక న్యాయానికి ఎస్' అని రాసిన బ్యానర్లు పట్టుకుని ప్రతిపక్ష ఎంపీలు నిరసన తెలిపారు.కాగా, పార్లమెంటు సమావేశాల రెండో రోజు కూడా ఎస్ఐఆర్‌పై చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబట్టడంతో.. కేంద్ర ప్రభుత్వం దీనిపై డిసెంబర్ 9న చర్చించేందుకు ఆమోదించింది. డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

## ఎస్జిఎఫ్ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో శ్రీ చైతన్య కరీంనగర్ ఐపీఎల్ విద్యార్థినిల ప్రభంజనం






**కరీంనగర్**: స్విమ్మింగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య కరీంనగర్ ఐపీఎల్ విద్యార్థినులు. 17 నవంబర్ 2025 రోజున పెద్దపల్లి జిల్లా సెంటినరీ కాలనీ లో జరిగిన ఎస్జిఎఫ్ స్విమ్మింగ్ అండర్ 14 రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ విభాగంతో అసాధారణ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచిన N అనిహ శ్రీ, N. హనీక్ష శ్రీ జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికైన సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ గారు, డైరెక్టర్ శ్రీవిద్య గారు ,ఏజీఎం ఎం.రాజుగారు గారు, కోఆర్డినేటర్ పి.ప్రవీణ్ గారు విద్యార్థినిలను అభినందించారు. మరియు ఏజీఎం ఎం రాజుగారు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటలో కూడా ముందుంటారని నిరూపించారని తెలిపారు. వీరు భవిష్యత్తులో ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎన్ కుమార్ గారు మాట్లాడుతూ ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో మా శ్రీ చైతన్య కరీంనగర్ ఐపీఎల్ పాఠశాల విద్యార్థినీలు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ బి శ్రీకాంత్ గారు ఐపీఎల్ ఇంచార్జ్ సోమేశ్వర్ గారు ఏవో మనోహర్ రెడ్డి గారు పీఈటి రంగు.రాంప్రసాద్ గారు, ఉపాధ్యాయ బృందం ఉపాధ్యాయేతర బృందం పాల్గొని విద్యార్థినిలను అభినందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మదనపల్లి జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఎమ్మెల్యే నల్లారి కృషి ఎనలేనిది.. కూటమి శ్రేణులు.

**పట్టణాలు పల్లెలు అభివృద్ధి చెందాలన్నదే వారి అభిమతం.**
**ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమాలతో ఉద్భవించిన వ్యక్తి నల్లారి.**



**కలికిరి,** మదనపల్లి జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్ కోసం శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషిచేసిన పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కు ప్రజా ప్రశంసలు వెలువత్తాయి. అన్నమయ్య జిల్లా : కలికిరి మండలం నగిరిపల్లి ఎమ్మెల్యే కార్యాలయంలో పుంగనూరు, మదనపల్లి, పీలేరు నియోజకవర్గ కూటమి శ్రేణులు,ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున గజ పూలమాలతో ఘనంగా సత్కరించారుమదనపల్లి జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్ కోసం పుంగనూరు, పీలేరు, మదనపల్లి నియోజక వర్గాల్లో పెద్ద ఎత్తున సభలు సమావేశాలు నిర్వహించి, పట్టుదలతో ప్రజాభిప్రాయాలు తెలుసుకుంటూ, తనదైన శైలిలో ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమాలకు ఊపిరి పోసి ఉద్యమించి, ఉద్భవించి ఒక మలుపు తిప్పిన మహనీయుడని, ఆయన చేసిన కృషి ఫలితమే నేడు మదనపల్లి జిల్లా, పీలేరు రెవెన్యూ డివిజన్ గా ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని కూటమి శ్రేణులు పేర్కొన్నారు.మాజీ మంత్రి అమర్నాథరెడ్డి కాలం నుండి కూడా నల్లారి కుటుంబం సాధించనిది ఏదీ లేదని పట్టణాలు,పల్లెలు, పరిసర ప్రాంతాలు అభివృద్ధి చందాలన్నదే వారి అభిమతమని అన్నారు.ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ కిషోర్ కుమార్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో మార్మోగించారు.

## శ్రీరామిరెడ్డి కార్మికులపై రాజకీయ వేధింపులు ఆపాలి.. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బిహెచ్ రాయుడు




**కళ్యాణదుర్గం డిసెంబర్ 3 :**శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులపై రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి హెచ్ రాయుడు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు పట్టణంలో చేపట్టిన రిలే దీక్షలకు బుధవారం బి హెచ్ రాయుడు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికుల పట్ల రాజకీయ వేధింపులకు పాల్పడడం, రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతంలో కార్మికుల చేత ఖాళీ బాండ్లపై బలవంతంగా సంతకాలు చేయించుకోవడం, కొందరు కార్మికులను విధుల నుంచి తొలగించడం దుర్మార్గమన్నారు. కార్మికులను వేధిస్తున్న కాంట్రాక్టర్ అడపాల వెంకట్రావును తక్షణమే అరెస్ట్ చేసి, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు . అలాగే వేతనాన్ని రూ. 18,500 నుంచి రూ. 11వేలకు తగ్గించాలన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు . కాంట్రాక్టర్కు నియ మించిన సూపర్వైజర్స్ కిరణ్, గౌతమ్ కార్మికులపై చేస్తున్న అజమాయిషీ, రాజకీయ వేధింపులు, తొలగింపులను వెంటనే ఆపాలని, కాంట్రాక్టర్ అడపాల వెంకట్రావుతో పాటు కిరణ్, గౌతమ్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు . లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఏ పి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి హెచ్ రాయుడు హెచ్చరించారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే అమిలినేని

**గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం..**
**13 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని**



**శెట్టూరు మండలం డిసెంబర్ 3**గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ద తీసుకుని గ్రామాల్లో మౌళిక సదుపాయలు అయిన సీసీ రోడ్లు, తాగునీరు, వీధి బల్బులు, పారిశుధ్యమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.నేడు శెట్టూరు మండలం చిన్నంపల్లి గ్రామంలో 13 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక సర్పంచ్ అనురాధ ధనుంజయ టీడీపీ సీనియర్ నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నారని, అందులో భాగంగానే ప్రతి గ్రామంలోను సీసీ రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు.. గత ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధిలో మరింత వెనుకబడిపోయాయని, కనీసం గ్రామాలకు రహదారులు కూడా నిర్మించకుండా వదిలేశారని నేడు వాటిని కూడా మంజూరు చేయించి రోడ్లు వేయిస్తామని అన్నారు..

# సంఘటిత పోరాటానికి చిరునామా భారతీయ నావికాదళం

### (04 డిసెంబర్ "భారతీయ నావికాదళ దినోత్సవం" సందర్భంగా)

భారతీయ త్రివిధ దళాలైన ఆర్మీ, ఏయిర్ ఫోర్స్, నావికా దళం ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైనవిగా రుజువు చేసుకున్నాయి. 1612లో నాటి ఈస్ట్ ఇండియా కంపెనీ తన అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన చిన్న నావికా దళం, స్వాతంత్ర్యానంతరం తనను తాను దేశ అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటూ, ఆవిష్కరణల ఆసరాతో స్వదేశీ పరిజ్ఞాన గొడుగు కింది అతి బలశాలిగా అవతరించడం మనందరికీ గర్వకారణం. అంకితభావం, సమరోత్సాహం, శౌర్య పరాక్రమాలు, క్రమశిక్షణ లాంటి కవచాలను ధరించి దేశానికి విజయాలను తేవడంతో పాటు సముద్ర తీరాల గస్తీ, దేశ భద్రత, అంతర్జాతీయ సంబంధాల్లో ఊతం ఇవ్వడం, దేశ ఆర్థికాభివృద్ధిలో తోత్పడడం, ప్రపంచ శాంతి స్థాపనకు పీస్ కీపింగ్ ఫోర్స్‌గా పని చేయడం, విపత్తు నిర్వహణ, సముద్రయానంలో ఇన్నొవేషన్, గస్తీలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధితో పాటు వినియోగం లాంటి పలు మహత్తర సేవలను అనునిత్యం అందిస్తున్నది.

1971 ఇండో-పాక్ యుద్ధంలో "ఆపరేషన్ ట్రిడెంట్":

1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో 03 డిసెంబర్ రోజున పాకిస్థానీ సేనలు భారత ఏయిర్ బేస్‌లపై ఆకస్మికంగా ముప్పేట దాడి చేయడం, దానికి ప్రతిస్పందనగా 4, 5 డిసెంబర్ 1971 రోజుల్లో భారత నావికాదళాలు "ఆపరేషన్ ట్రిడెంట్" పేరున కరాచీలోని పాకిస్థానీ నావికాదళ కేంద్రంపై దాడి చేయడంతో వేల కొద్దీ పాకిస్థానీ సైనికులు మరణించడం, భారత్‌కు తిరుగులేని విజయాన్ని ఇవ్వడం మన గత ఘన చరిత్ర. ఇండియన్ నావీ నేతృత్వంలో "ఆపరేషన్ ట్రిడెంట్" అర్జించి పెట్టిన ఘన విజయానికి గుర్తుగా ప్రతి ఏట 04 డిసెంబర్ రోజు "భారతీయ నావికాదళ దినోత్సం" ఘనంగా నిర్వహించుట ఆనవాయితీగా మారింది. దేశ భద్రత, విపత్తు సమయాల్లో అమూల్య సేవలు, సముద్ర తీర ప్రాంతాల పకడ్బందీ గస్తీ లాంటి పలు అమూల్య సేవలు అందించడంతో పాటు యుద్ధ సమయాల్లో లేదా దేశ రక్షణ విధులు నిర్వహిస్తున్న మన నావికా దళ అమరవీరులకు ఘన నివాళులు అర్పించడం, వారి సేవలను స్మరించుకోవవడం, నావికా దళ వీరులకు కృతజ్ఞతలు తెలియజేయడం దేశ భక్తి పరులుగా మనందరి కనీస భాద్యత.

భారత నావికా దళ దినోత్సవం-2025 ఇతివృత్తం:

04 డిసెంబర్ 2025న నిర్వహించుకుంటున్న భారతీయ నావికా దళ దినోత్సవ ఇతివృత్తంగా "సంఘటిత పోరాటానికి సదా సిద్ధంగా నావికాదళం (కంబాట్ రెడీ బీ కొహెసివ్, నావీ)" అనే అంశాన్ని తీసుకొని ఆ దిశగా పటిష్ట అడుగులు వేస్తున్నది. స్వదేశీ టెక్నాలజీ వినియోగంతో బలపడడం, వినూత్న శాస్త్ర సాంకేతిక ప్రగతి వినియోగంతో నావీ సేవలు బలీయం కావడం కొనసాగుతూనే ఉన్నది. 04 డిసెంబర్ వేడుకలు న్యూఢిల్లీ గేట్‌వే ఆఫ్ ఇండియా కూడలిలో సాంస్కృతి కార్యక్రమాలు, అమర వీరులకు శ్రద్ధాంజలి గటించడం, విశిష్ట సేవలకు తగు గుర్తింపులు/పతకాలు ఇవ్వడం ఘనంగా జరుగుతుంది.

భారతీయ నావికా దళం:

1612లో ఒక చిన్న దళంగా ప్రారంభమైన భారత నావికా దళం నేడు 67,252 మంది చురుకైన దళం, 75,000 రిజర్వ్ దళాలతో అభేద్యంగా, మహాశక్తివంతమైన సముద్రయాన/తీర గస్తీ దళంగా ఆవిర్భవించింది. "శామ్ నొ వరునా (పవిత్ర జలదేవత దీవెనలతో)" అనే నినాదంతో దేశ భద్రతే పరమ లక్ష్యంగా 150 నావలు/జలాంతర్గాములు, 300 ఏయిర్‌క్రాఫ్టుల బలంతో అభేద్యంగా మారడం హర్షదాయకం.భరతమాత సేవలో పునీతం అవుతున్న భారత త్రివిధ దళాలు, నేడు ముఖ్యంగా నావికాదళ శౌర్య పరాక్రమ సాహస వీరులకు, అమరవీరుల కుటుంబాలకు వినయంగా కృతజ్ఞతలు తెలియజేద్దాం. నేల, జలం, ఆకాశమే హద్దుగా మన త్రివిధ దళాలకు సలాం చేద్దాం.

కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి
విశ్రాంత ప్రిన్సిపల్ - ఎన్‌సిసి అధికారి

# హిందు గాళ్లు బొందు గాళ్లు అన్నోళ్లు కాలగర్భంలో కలిసిపోయారు !?

**హిందూ వ్యతిరేకిగా మారిన సీఎం రేవంత్ రెడ్డి కూడా అదే గతి పడుతుంది...**
**హిందూ దేవుళ్ళ గురించి హేళనగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి కి ఇతర మతాల గురించి మాట్లాడే దమ్ము ధైర్యం ఉందా..?**
**ఇతర మతాల మెప్పుకోసం రేవంత్ రెడ్డి పాకులాడుతున్నారు.**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....**





**కరీంనగర్, డిసెంబర్ 03**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలే పరమావధిగా జీవిస్తున్నా రని,తన రాజకీయ అవసరాల కోసం ఇతర మతాల మెప్పుకోసం హిందూ దేవుళ్లను ద్వేషిస్తూ, హేళనగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాల ని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ వ్యతిరేక వ్యాఖ్యలపై బుధవారం రోజున బిజెపి జిల్లా శాఖ కరీం నగర్లోని తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టింది.. ఇట్టి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ హిందువులను చులకన చేసి మాట్లాడారని , హిందుగాళ్లు , బొందు గాళ్ల నీ నాడు కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు కాలమే సమాధానం చెప్పిందన్నారు. కెసిఆర్ చేసిన వ్యాఖ్యలకు హిందూ సమాజం తగిన బుద్ధి చెప్పిందని, నేడు ఆ పార్టీ కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కెసిఆర్ బాటలోనే నడుస్తున్నారని,అందుకే హిందూ సమాజంతో పెట్టుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. మూడు కోట్ల దేవతలంటూ .. ఒక్కో దేవుని పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ ప్రజల మనోభావాలు దెబ్బ తీసేలా ఉన్నాయన్నారు. హిందూ దేవుళ్ళ గురించి వ్యాఖ్యలు చేసినట్టు ఇతర మతాల దేవుళ్ళ గురించి రేవంత్ రెడ్డికి మాట్లాడే దమ్ము ధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి హిందూ ద్వేషిగా మారారన్నారు. హిందూ దేవుళ్ళతో , హిందూ సమాజంతో పెట్టుకుంటున్న రేవంత్ రెడ్డి గత కెసిఆర్ లాగే కాలగర్భంలో కలిసిపోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ప్రోగ్రాం కు ముందు కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో కూడా గంగాడి కృష్ణారెడ్డి పై వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్,వాసాల రమేష్,కళ్లెం వాసుదేవరెడ్డి, గువ్వల శ్రీనివాస్,కటకంలోకేష్, జోన్ ప్రెసిడెంట్,పాదం శివరాజ్, బండారు గాయత్రి,తణుకు సాయి కృష్ణ, అవదుర్తి శ్రీనివాస్ నరహరి లక్ష్మారెడ్డి, ఆవిడల చైతన్య, నాంపల్లి శ్రీనివాస్, ప్రసన్న, యువ క్రాంతి, అక్షయ్, కట్ట రాజు, ప్రసాద్,బోయిన్ శ్రీను,జి రవి,అనిష్,పాశం తిరుపతి,ఆకుల నరేష్, అజయ్, వెంకటేష్, సందీప్, శ్రీధర్,అనిల్,విజయ్, కలికోట మోహన్,నారాయణ, జిత్తు, నవీన్,మరియు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు సేవలను అందించడమే ఎంఐఎం లక్ష్యం

**34వ డివిజన్లో పేదల సౌకర్యార్థం రేషన్ బియ్యం రవాణాకు ఆటోల ఏర్పాటు**
**జెండా ఊపి ప్రారంభించిన ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**





**కరీంనగర్, డిసెంబర్ 03**రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే రేషన్ బియ్యం వారి ఇంటి వద్దకు ఇబ్బంది కలగకుండా చేరవేయడం కోసం నగరంలోని 34 డివిజన్ బొమ్మకల్ సలఫీ నగర్ విజయనగర్ కాలనీ హుస్సేనీపుర ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం 34వ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ ఖాజా మజారుద్దీన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటుచేసిన ఆటోలను ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ప్రారంభించారు. డివిజన్లో ఖాజా మజారుద్దీన్ సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టిన సైడ్ డ్రైనేజీ వాల్ పనులను సైతం గులాం అహ్మద్ హుస్సేన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కుల మతాలకు తేడా లేకుండా సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. గతంలో నగరంలోని ముకరంపుర ప్రాంతంలో ఉచితంగా రేషన్ బియ్యం తమ గమ్యస్థానానికి చేరుకునే విధంగా ఆటోలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. తన సొంత ఖర్చులను డివిజన్ ప్రజల సౌకర్యార్థం ఆటోలను ఏర్పాటు చేయడంతో పాటు సైడ్ డ్రైనేజీ వాళ్ళను ముంపునకు గురి కాకుండా నిర్మించడం అభినందనీయమని ఖాజా మజారుద్దీన్ అటువంటి ప్రజా నాయకుడు డివిజన్ ప్రజలకు సేవలందించడం డివిజన్ ప్రజల అదృష్టం అన్నారు. ఎంఐఎం పార్టీ నాయకులు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆరిఫ్ అహ్మద్, డివిజన్ అధ్యక్షులు సాజిద్, తాజుద్దీన్, లారీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాజిద్, సుధాకర్, నరేశ్, సుదర్శన్, శ్రీనివాస్, చరణ్, చిన్నా, రజాక్, యాఖూబ్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మహా ధర్నా గ్రాండ్ సక్సెస్

**పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.**















**హైదరాబాద్ :** మాసాబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(TUWJ)ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్యరీతిలో విజయవంతం అయ్యింది. టీయూ డబ్ల్యూజే పిలుపుపై స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఏంతో ఉత్సాహంగా, భారీగా జర్నలిస్టులు తరలి రావడం విశేషం. జర్నలిస్టుల నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. సమాచార శాఖ చరిత్రలో, ఆ కార్యాలయం వద్ద ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా చేయడం ప్రప్రథమని పోలీసు అధికారులతో సహా పలువురు సీనియర్ పాత్రికేయులు చర్చించుకోవడం విశేషం. ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం. ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ,ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, యూనియన్ రాష్ట్ర నాయకులు వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి,మధు గౌడ్, ఫైసల్,హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ. రాజేష్, ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు మాట్లాడారు.

# ఎన్నికల శిక్షణా కేంద్రాలను పరిశీలించిన సాధారణ పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్03 : గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల పర్యవేక్షణకు నియమితులైన పరిశీలకులు వి. సర్వేశ్వర్ రెడ్డి బుధవారం జిల్లాలోని పలు మండలాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఆయన సూచనలు జారీ చేశారు. ముందుగా ఆయన ఆర్వోలు ఏ ఆర్ ఓ ల శిక్షణ కేంద్రాలను సందర్శించారు. పరిశీలనలో భాగంగా పాల్వంచ మండలంలోని అనుబోస్ కాలేజీలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేసి, శిక్షకులు ఇస్తున్న మార్గదర్శకాలు, శిక్షణ పాఠ్యాంశాలు, హాజరు రికార్డులు వంటి అంశాలను వివరంగా పరిశీలించారు. అనంతరం బర్గంపహాడ్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , భద్రాచలం మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి అందజేస్తున్న నామినేషన్ ప్రక్రియ, కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల రోజున చేపట్టాల్సిన వివిధ విధులపై శిక్షణ నాణ్యతను సమీక్షించారు. శిక్షణా కేంద్రాల్లో మౌలిక వసతులు, సమృద్ధిగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, "గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనవి. ప్రతి ఆర్వో , ఏ ఆర్ ఓ లు ఎన్నికల సిబ్బంది చట్టబద్ధంగా తమకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వర్తించాలి అని అన్నారు. శిక్షణా దశలోనే అన్ని విధానాలు పూర్తిగా అవగాహన చేసుకుని తర్వాత క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలి. చిన్న తప్పిదం కూడా ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించే అవకాశం ఉన్నందున ప్రతి చర్యలో జాగ్రత్త వహించాలి" అని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని సూచనలు, మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని ఆయన అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. తదుపరి నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన పరిశీలకులు లక్ష్మీదేవిపల్లి మండలంలోని జీపీ లక్ష్మీదేవిపల్లి, జీపీ శ్రీనగర్ కాలనీ అలాగే సుజాత్‌నగర్ మండలంలోని జీపీ సీతంపేట బంజారా, జీపీ సర్వారం కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రత, సిబ్బంది హాజరు, క్యూలైన్ వ్యవస్థ మొదలైన అంశాలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా కార్యాచరణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందని పరిశీలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో బీసీ నేత జక్కని సంజయ్ ముందస్తు అరెస్ట్



కరీంనగర్, డిసెంబర్ 03 :ముఖ్యమంత్రి హుస్నాబాద్ నియోజకవర్గ పర్యటన సందర్భంగా బీసీ నేతలను శంకరపట్నం మండల పోలీసులు అరెస్ట్ చేశారు, బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, మండల అధ్యక్షులు బొంగోని అభిలాష్ గౌడ్, నాయకులు నామని పరంధాములు తదిత రులను ముందస్తు అరెస్టు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నేప థ్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్సై శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బృందము జక్కని సంజయ్ కుమార్ గృహము నుంచి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ మీడియాతో మాట్లాడుతూ జనాభాలో 56% ఉన్న బీసీలు ఈ స్వతంత్ర భారతదేశంలో గత 78 సంవత్సరాలుగా అన్ని రంగాలలో దోపిడికి గురవుతున్నారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ బలహీన వర్గాలకు ఇంకా స్వాతంత్రం రాలేదని విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అందించినప్పుడు బీసీలకు స్వాతంత్రం సిద్ధిస్తుందని అన్నారు, జనాభాలో 56% బీసీలు ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించి రెండు సంవ త్సరాల కాలయాపన చేసి చివరకు గతంలో ఉన్న 23% రిజ ర్వేషన్ కన్న తక్కువ 17% మాత్రమే రిజర్వేషన్లు ఇచ్చిందని, బీసీలను నమ్మించి గొంతు కోశారని మండిపడ్డారు. విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థల రాజకీయ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని ఈ మోసానికి తగిన గుణపాఠం బీసీలు ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో చెబుతారని హెచ్చరించారు, అక్రమ అరెస్టుతో బీసీ ఉద్యమాలను ఆపలేరని బీసీల పక్షాన తాము సమిధ కావడానికి, జీవితాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నా మని జక్కని సంజయ్ కుమార్ తెలిపారు.
ఈ అరెస్టులు తమకు ఎలాంటి నష్టం చేయని ఎంతటి నిర్బంధాలైనా ఎది రిం చి బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయి స్తా మని, విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో స మా న మాట తోపాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థి త ల్లో నెరవేరుచే దాకా పోరాటాలు కొనసాగిస్తామని ప్రకటించారు.

# ఘనంగా శ్రీకాంత్ చారి వర్ధంతి సభ

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నివాళులు










మంగపేట, డిసెంబర్ 03 : ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సభను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ చారి చిత్రపటానికి నివాళులర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరుడు శ్రీకాంతాచారి పదహారవ వర్ధంతి సందర్భంగా అమరుడి శ్రీకాంత్ చారి త్యాగాన్ని వెలకట్టలేనిదని, అతని ప్రాణ త్యాగంతోనే తెలంగాణ ఉద్యమం ఇంకా ఉధృతం అయి గల్లి నుంచి ఢిల్లీ వరకు నలువైపుల జై తెలంగాణ నినాదాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని వారు అన్నారు.

**ఉద్యమకారులకు న్యాయమైన గుర్తింపు ఇవ్వాలి**


ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా ఉపాధ్యక్షులు,మంగపేట మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గాదె శ్రీనివాసచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో పునాది రాళ్లుగా ఉన్న ఉద్యమకారులకు ఇప్పుడున్న ప్రస్తుత ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు, కవులకు అప్పుడు వార్తలు అందించిన మీడియా మిత్రులకు, కళాకారులకు ఒక్కొక్కరికి 10 లక్షలు రూపాయల ఆర్థిక సాయం కూడా ప్రకటించాలి. ఉద్యమకారులకు పింఛన్, ఇంటి స్థలం, వైద్యం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యమకారులు కోరుతున్నారు. అదేవిధంగా డిసెంబర్ 3నీ ఉద్యమకారుల దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించి అధికారికంగా ఈ కార్యక్రమం ప్రభుత్వమే చేసి ఈరోజు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు ఎఫ్ మండల కో కన్వీనర్ ఈదునూరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు,కుంట ఏడుకొండలు. గౌరవ అధ్యక్షులు,పప్పు వెంకట్ రెడ్డి,చిలకమర్రి రాజేందర్,కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులుఎస్.కె కుర్బాన్ అలీ,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తుక్కాని శ్రీనివాస్,చీకుర్తి సుధాకర్,ద
గుడిసేవ నాగేశ్వరరావు. గూడా వాసుదేవ మూర్తి,మండల రవీందర్,చల్లగరుగుల తిరుపతి,పగడాల వెంకట్ రెడ్డి,గంగుల శ్రీనివాస్,దంతనపల్లి నరేం దర్,
చిలకమర్రి లక్ష్మయ్య, గోస్కుల లక్ష్మి, అనురాధ,ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటు బాధితులకు వరం సీపీఆర్.. అసలు సీపీఆర్ అంటే ఏమిటె..



ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా హార్ట్ ఎటాక్‌లతో మృతి చెందుతున్న వారి సంఖ్య ఏటా గణనీయంగా పెరుగుతోంది. భారత్‌లో ఈ సంఖ్య మరీ అధికంగా ఉందని గణాంకాలు చెబుతున్నాయి. మన దేశంలో ప్రతి గంటకు గుండె జబ్బులు లేదా హార్ట్ ఎటాక్‌ల కారణంగా సుమారుగా 250 మంది మరణిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. 2007 నుంచి 2013 మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాల శాతం 22 ఉండగా, 2021-23 మధ్య కాలంలో అది ఏకంగా 9 శాతం పెరిగి 31కి చేరుకుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రతి ఒక్కరు తమ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని వైద్య నిపుణులు అంటున్నారు. అయితే చాలా వరకు గుండె సంబంధ మరణాల్లో హాస్పిటల్‌కు సరైన సమయంలో రాకపోవడం వల్లే సంభవిస్తున్నాయని అంటున్నారు. కనుక సరైన సమయంలో బాధితులను హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తే ప్రాణాలను కాపాడుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. అయితే ఇందుకు బాధితులకు గుండె పోటు వచ్చిన వెంటనే సీపీఆర్ చేయాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. గుండె పోటు వచ్చిన వారికి వెంటనే సీపీఆర్ చేస్తే వారు జీవించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని డాక్టర్లు సూచిస్తున్నారు. అయితే చాలా మందికి సీపీఆర్ పై అవగాహన లేదు. అనేక మందికి అసలు సీపీఆర్ అంటేనే తెలియదు. ఈ క్రమంలోనే సీపీఆర్‌పై ప్రజల్లో అవగాహన పెరగాలని వారు అంటున్నారు. సీపీఆర్ అంటే అని పూర్తి అర్థం వస్తుంది. గుండె పోటు వచ్చిన వారికి సీపీఆర్ చేస్తే గుండె కండరాలకు జరిగే నష్టం చాలా వరకు నివారించబడుతుంది. ఈ క్రమంలో వారిని సకాలంలో హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స అందిస్తే చాలా వరకు నష్టం నుంచి తప్పించుకోవచ్చు. దీని వల్ల గుండెకు ఎలాంటి హాని జరగదు. దీర్ఘకాలంలోనూ గుండెకు ఎలాంటి ముప్పు వాటిల్లదు. అలాగే బాధితులు ఎక్కువ కాలం పాటు జీవించి ఉండే అవకాశాలు పెరుగుతాయి. అయితే సీపీఆర్ ఎలా చేయాలనే వివరాలను వైద్యులు వెల్లడిస్తున్నారు. ఎలా చేయాలి..?గుండె పోటు లేదా కార్డియాక్ అరెస్ట్ అయిన వారికి సీపీఆర్ చేయాలి. దీని వల్ల వారి ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఇక సీపీఆర్ చేసేందుకు గాను ఈ స్టెప్స్‌ను అనుసరించాల్సి ఉంటుంది. కార్డియాక్ అరెస్ట్ లేదా గుండె పోటు వచ్చిన వారిని ముందుగా నేలపై వెల్లకిలా పడుకోబెట్టాలి. తరువాత ఒక అరచేతిని మరో అరచేతిపై ఉంచి రెండు చేతులతో బాధితుల ఛాతి మధ్యలో 30 సార్లు ప్రెస్ చేస్తూ ఒత్తిడి కలిగించాలి. ఈ ప్రక్రియను సున్నితంగా చేయాలి. తరువాత 2 సార్లు నోటితో శ్వాస ఇవ్వాలి. ఇలా బాధితులకి స్పృహ వచ్చే వరకు చేయాలి. ఇక చిన్నారులకు అయితే ఛాతి మధ్యలో ఒక చేతితో అదిమితే చాలు. అదే శిశువులకు అయితే ఛాతి మధ్యలో రెండు వేళ్లతో అదమాలి. ఇలా బాధితులకు సీపీఆర్ చేయాల్సి ఉంటుంది.
సీపీఆర్ వల్ల కలిగే లాభం..సీపీఆర్ చేయడం వల్ల శరీర భాగాలకు రక్త సరఫరా పునరుద్ధరించబడుతుంది. ఆగిపోయిన గుండె తిరిగి ప్రారంభం అవుతుంది. గుండె ద్వారా రక్తం పంపింగ్ మొదలవుతుంది. దీంతో మెదడుకు కూడా రక్త సరఫరా జరుగుతుంది. దీని వల్ల బాధితులు స్పృహలోకి వస్తారు. ప్రాణాపాయం తప్పుతుంది. తరువాత కొన్ని గంటల్లోగా హాస్పిటల్‌లో చేరినా చాలు, దీంతో ప్రాణాలను రక్షించుకోవచ్చు. ఇలా సీపీఆర్ ప్రక్రియ గుండె పోటు బాధితులకు ఎంతో మేలు చేస్తుంది. ఇక సీపీఆర్ చేయడం వల్ల అలాంటి స్థితిలో ఉన్న చాలా మందిని రక్షించుకోవచ్చు. ఛాతిపై ఒత్తిడి కలిగిస్తూ అదమడంతోపాటు నోట్లో నోరు పెట్టి శ్వాస

## హెూటల్లో బిర్యానీ భోజనం లో బొద్దింకలు



- హెూటల్లో బోర్డుపై నాణ్యతాధికారుల ఫోన్ నెంబర్లు పెట్టాలి
- ఎన్ హెచ్ ఆర్ సి. మంచిర్యాల జిల్లా ఇన్చార్జి సుద్దాల పోషన్న

మంచిర్యాల,డిసెంబరు03 : పేరుకే పెద్ద హెూటల్లు కానీ అందులో నాణ్యతలేని భోజనం వడ్డిస్తున్నారని పలువురు అంటున్నారు. జిల్లా కేంద్రంలోని నలుమూలల గ్రామాల నుండి పనుల నిమిత్తం పట్టణాలకు వస్తుంటారు ప్రజలు చాలా రోజుల తర్వాత జిల్లా కేంద్రానికి వచ్చాం కాబట్టి సరదాగా బిర్యానీ తిని పోదామని అలాగె పుట్టినరోజు వేడుకలు, పెళ్లి వేడుకలు ఇలాంటి హెూటల్లో భోజనం చేయడానికి కుటుంబ సమేతంగా వస్తుంటారు. కానీ హెూటల్ యజమానులు నాణ్యతలేని భోజనం పెడుతున్నారు. ఒక ప్రముఖ హెూటల్లో బిర్యానీలో బొద్దింకలు వచ్చిన సంఘటన ఈరోజు తెలిసింది. ఇలా నిర్లక్ష్యం వహిస్తున్న హెూటల్ యజమానులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు ఎన్నిసార్లు మేము చెప్పినా కూడా పట్టించుకునేవారు కరువయ్యారని చెబుతున్నారు మా భోజనంలో బొద్దింకలు వచ్చాయని యజమాన్యంతో చెప్పడంతో మాపై అందులో ఉన్న సిబ్బందితో దాడి చేయించడానికి ప్రయత్నించడం బెదిరించడం ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని భయాందోళనకు గురి చేయడం ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) మంచిర్యాల జిల్లా ఇన్చార్జి సుద్దాల పోచన్న మాట్లాడుతూ యజమాన్యంపై శాఖ పరమైన శిక్షలు విధించాలని అలాగే దీనికి సంబంధించిన అధికారుల ఫోన్ నంబర్లు హెూటల్లో అందుబాటులో ఉంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరాగం కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆయన అన్నారు.

## మానవతా హృదయాలు వినిపిస్తున్నాయి

- ఆపన్న హస్తము అందిస్తున్న సేవ మూర్తులు
- కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు బాసటగా నిలుస్తున్నారు
- ఎన్ హెచ్ ఆర్ సి. జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో
- పలు స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు


కొండగట్టు, డిసెంబర్03 : జగిత్యాల జిల్లా ప్రసిద్ధ కొండగట్టు గ్రామంలో గత నాలుగు రోజుల



క్రితం జరిగిన భారీ అగ్ని ప్రమాదం బాధితులకు అనేక స్వచ్ఛంద సంస్థలు బాసటగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు. బాధితులకు తోచిన సహాయం చేస్తున్నారు. బుధవారం రోజున జగిత్యాలకు చెందిన శ్రీ సత్య సాయి అభయ హస్తం సంస్థ వారు బాధితులకు వంట సామాగ్రిని అందించారు. జగిత్యాల జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బియ్యము, ఉప్పులు పప్పులు, వంట సామాన్లు, పొయ్యిలు (స్టవ్లు) అందించారు. ఆమని మేకోవర్ సంస్థవారు 6100 రూపాయలను అందించారు. రాజస్థాన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డబ్బులు మరియు వంట సమానం అందించారు. జగిత్యాల ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు వంట సామాగ్రి అందించారు. ముత్యంపేట ఎన్నారై గ్రూపు ఆధ్వర్యంలో 15 వేల రూపాయలు విరాళంగా అందించారు. అనేక స్వచ్ఛంద సంస్థలు మానవతా హృదయంతో అగ్నిప్రమాద బాధితులకు సాయం అందించడం పట్ల జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) జగిత్యాల జిల్లా అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పూర్తిగా దగ్ధమై దిక్కు తోచని స్థితిలో ఉన్న బాధితులను ఆదుకోవడానికి ఇంకా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మల్యాల మండల అధ్యక్షులు బొమ్మకంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన శరీరంలో మంచి కొలెస్ట్రాల్ కూడా ఉంటుందని మీకు తెలుసా

మన శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉంటే ప్రమాదం అన్న విషయం అందరికీ తెలిసిందే. దీని వల్ల హార్ట్ ఎటాక్ సంభవిస్తుందనే విషయం ప్రతి ఒక్కరికీ తెలుసు. కనుకనే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎల్లప్పుడూ తక్కువగా ఉండాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే కొలెస్ట్రాల్ అనగానే ఒక్కటే అనుకుంటారు. కానీ ఇందులో రెండు రకాలు ఉంటాయి. ఒకటి మన శరీరానికి చెడు చేస్తుంది. దీన్నే ఎల్‌డీఎల్ లేదా




చెడు కొలెస్ట్రాల్ అంటారు. ఇంకొక కొలెస్ట్రాల్ మనకు మేలు చేస్తుంది. దీన్నే హెచ్‌డీఎల్ లేదా మంచి కొలెస్ట్రాల్ అంటారు. అయితే శరీరంలో ఎల్‌డీఎల్ స్థాయిలు తక్కువగా, హెచ్‌డీఎల్ స్థాయిలు ఎక్కువగా ఉండాలి. అప్పుడే కొలెస్ట్రాల్ స్థాయిలు ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కానీ ప్రస్తుతం చాలా మందిలో ఎల్‌డీఎల్ అధికంగా ఉంటోంది. దీని వల్ల గుండె జబ్బుల బారిన పడుతున్నారు. కనుక గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఎల్‌డీఎల్‌ను తగ్గించుకోవాల్సి ఉంటుంది. దీనికి గాను హెచ్‌డీఎల్‌ను పెంచాల్సి ఉంటుంది. ఇక ఇందుకు పలు రకాల ఆహారాలు మనకు దోహదం చేస్తాయి. శరీరంలో హెచ్‌డీఎల్ స్థాయిలను పెంచుకునేందుకు అనేక ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా రోజూ బీన్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. గ్రీన్ బీన్స్‌తోపాటు రాజ్మా, బ్లాక్ బీన్స్, సోయా బీన్స్ ను తరచూ తింటుండాలి. ఇవి హెచ్‌డీఎల్‌ను పెంచుతాయి. ఎల్‌డీఎల్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే శనగలు, పెసలు వంటి పప్పు దినుసులను సైతం తరచూ తింటున్నా కూడా హెచ్‌డీఎల్ పెరుగుతుంది. వీటిల్లో ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి హెచ్‌డీఎల్ స్థాయిలను పెరిగేలా చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. కనుక వీటిని తరచూ తినాలి. అలాగే వాల్ నట్స్, బాదంపప్పు, జీడిపప్పును తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఉండే ఫోలిక్ యాసిడ్, మెగ్నిషియం, ఐరన్, ఆరోగ్యకరమైన కొవ్వులు హెచ్‌డీఎల్ స్థాయిలను పెంచడంలో సహాయం చేస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. విత్తనాలు, అవకాడో.. అవిసె గింజలు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్‌లో మెగ్నిషియం, విటమిన్ ఇ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను సురక్షితంగా ఉంచుతాయి. శరీరంలో హెచ్‌డీఎల్ లెవల్స్ పెరిగేలా చేస్తాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అలాగే అవకాడోలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ పండ్లను తింటే రక్త నాళాల వాపులు తగ్గుతాయి. అలాగే హెచ్‌డీఎల్ లెవల్స్ పెరిగి ఎల్‌డీఎల్ లెవల్స్ తగ్గుతాయి. వీటిల్లో ఉండే మెగ్నిషియం కండరాల వాపులను తగ్గిస్తుంది. ఈ పండ్లలోని పొటాషియం రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కనుక అవకాడోలను తరచూ తింటుంటే గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.
ఇవి కూడా అవసరమే..ఇక శరీరంలో హెచ్‌డీఎల్ లెవల్స్ పెరగాలంటే అందుకు మనం సరైన జీవనశైలిని కూడా పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. నూనె పదార్థాలు, బేకరీ ఐటమ్స్, జంక్ ఫుడ్‌ను తినకూడదు. మరీ అతిగా తినకూడదు. రాత్రిపూట త్వరగా నిద్రించి ఉదయం త్వరగా

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక


## పెదపాడు మండలంలో కోడిపందాలపై దాడులు చేసి నగదు 62,500 15 మంది కోడి పందాల రాయులను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు.



**ఏలూరు జిల్లా :** పందాల రైలు పెదపాడు మండలం కొనికి గ్రామంలో అర్ధరాత్రి కోడిపందాలు రాత్రి 12 గంటల నుంచి తెల్లవారుజామున 3 వరకు కోడి పందాలు కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు కోడిపందాల స్థావరంపై దాడి చేసి,పందాలు నిర్వహి స్తున్న 15 మంది కోడి పందెం రాయుళ్లను ,8 కోడిపుంజులను, 20 కోడి కత్తులను, మూడు కార్లను 65,200 నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు పందెం రాయుళ్లను పెదపాడు పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు.

## లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం వి ఆర్ ఓ ఖాదర్ అనారోగ్యంతో మృతి

**ఏలూరు :**

ఏలూరు జిల్లా లింగపాలెం మండలం కలరాయణగూడెం గ్రామానికి చెందిన పఠాన్. ఖాదర్ ధర్మాజీగూడెం విఆర్ఓ గా పనిచేస్తున్నరు ఇటీవల అనారోగ్యంతో విజయవాడఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు ఈయన ఆత్మకు శాంతి కలగాలని. లింగపాలెం మండల తాహిసిల్దార్ నజీముల్లషా వీఆర్వోలు ఆఫీస్ సిబ్బంది గ్రామ ప్రజలు మండల సిబ్బంది నాయకులు అధికారులు సిబ్బంది కోరారు.



## ఘనంగా వికలాంగుల దినోత్సవం





**యాడికి డిసెంబర్ 3** యాడికి మండలంలోని నెంబర్ 4 ప్రాథమిక పాఠశాల ఆవరణము లోని భవిత కేంద్రం నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం గణంగా జరి పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరు ఐన మండల విద్యాధికారి కాసప్ప మాట్లాడు తూ సమాజం లో విభిన్న ప్రతిభావంతులు వారి వారికి ఇష్టమైన రంగాలలో ఇప్పుడు రాణిస్తూ, తమ కాళ్ళ పైన వారు నిలబడి తల్లిదండ్రులకు చేయూత నిస్తున్నారు. కావున వికలాంగుల పిల్లల పేర్లు ను తప్పకుండా భవిత సెంటర్ నమోదు చేయాలని చెప్పారు. పిల్లల కు ప్రభుత్వం ద్వారా తగిన అలవెన్సులు వస్తాయి. యాడికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు మాట్లాడుతూ భవిత కేంద్రం లోని మానసిక వికలాంగుల పిల్లల కు వారి అవసరాలకు అను గుణంగా సాధారణ విద్యార్థులు వారికి అవసరం ఉన్నప్పుడు సహాయం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లల చేత కేకు కట్ చేపించి, పిల్లల అందరికీ బహుమతి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాసప్ప,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు, వికళాంగులఉపాద్యాయులు రంగస్వామి రెడ్డి,, ఇంతియాజ్ ,నాగలక్ష్మి,, చంద్రశేఖర్, రవీంద్ర, శైలజకుమారి, వరలక్ష్మి, పద్మావతి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రైతన్నా మీకోసం ప్రజా వేదిక లైవ్ టెలీ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు



**రామసముద్రం,డిసెంబర్3** రామసముద్రం మండలం చంబకూరు గ్రామపంచాయతీ కేంద్రంలోని రైతుసేవా కేంద్రంలో బుధవారం వ్యవసాయ అధికారి అహ్మద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్న మీకోసం ప్రజావేదిక లైవ్ టెలికాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతన్నలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు పంట మార్పిడి ద్వారా లాభసాటి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, భూసార పరీక్షలు, సాంకేతిక పద్ధతి ద్వారా వ్యవసాయం చేయడం, ప్రభుత్వం రైతులకు వ్యవసాయానికి అందిస్తున్న పరికరాలు, వ్యవసాయ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. అలాగే రైతుల సమస్యలకు ప్రణాళికలు రూపొందించి ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది చందన, అనూష,రైతులు పాల్గొన్నారు.

## ఇల్లూరు వైయస్సార్సీపీ మండల కార్యదర్శి మాతృమూర్తికి నివాళి: 21న స్వర్గస్థురాలిగా... కుటుంబానికి పార్టీ అండ

**ఇల్లూరులో వైయస్సార్సీపీ కుటుంబానికి అండగా... దివంగత తిరుపాలు, నరసింహ మాతృమూర్తికి నివాళి**





**గార్లదిన్నె డిసెంబర్ 3** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైయస్సార్సీపీ) కార్యకర్తల కుటుంబానికి అండగా నిలవడంలో తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నారు సింగనమల్లి నియోజకవర్గం నాయకులు. ఇల్లూరు గ్రామ వైయస్సార్సీపీ మండల కార్యదర్శి తిరుపాలు మరియు వారి సోదరుడు, మీసేవ నరసింహ మాతృమూర్తి ఇటీవల స్వర్గస్థులైన సందర్భంగా, పార్టీ నాయకులు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. పరామర్శించిన వారిలో ముఖ్యులు
ఎల్లారెడ్డి: వైయస్సార్సీపీ మండల కన్వీనర్ ఓబిరెడ్డి సిపి: వైయస్సార్సీపీ బూత్ కమిటీ వింగ్ (సింగనమల్లి నియోజకవర్గం)సుంకిరెడ్డి నరసింహ: వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, “పార్టీ కోసం నిరంతరం కృషి చేసే కార్యకర్తలను, వారి కుటుంబాలను ఆదుకోవడం మనందరి బాధ్యత. ఈ కష్ట సమయంలో తిరుపాలు, నరసింహ కుటుంబానికి వైయస్సార్సీపీ ఎప్పుడూ అండగా ఉంటుంది” అని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శతో, వైయస్సార్సీపీ కార్యకర్తలకు, నాయకులకు మధ్య ఉన్న అనుబంధం, ఆప్యాయత మరోసారి రుజువైందని స్థానిక పార్టీ శ్రేణులు పేర్కొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహంపై వివక్షత ఎందుకు. తక్షణమే వసతి గృహ సమస్యలను పరిష్కరించాలి ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు శివకుమార్ డిమాండ్


**ఏలూరు జిల్లా :** ఏలూరు విద్యను అభ్యసించడానికి గ్రామాల నుండి వస్తున్న ఎస్సీ విద్యార్థుల వసతి గృహంపై అధికారులు వివక్షత చూపించడం సరికాదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.శివకుమార్ విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఏలూరులోని సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తుంటే ఆ వసతి గృహంలో సమస్యలు విళయతాండవం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఏఎస్ఆర్ స్టేడియం వద్ద గల ఎస్సి కళాశాల బాలుర వసతి గృహాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ తన బృందంతో కలిసి సందర్శించారు. వసతి గృహంలో ఉన్న సౌకర్యాలపై ఆరా తీసిన శివకుమార్ అక్కడున్న డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం స్వయంగా డ్రైనేజీలో దిగి మరుగును పరిశుభ్ర పరచడమే కాకుండా డ్రైనేజీలో ఉన్న మద్యం బాటిల్లను మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉంటున్న అనేక



మంది విద్యార్థులు తమ గోడు వెళ్ళబోసుకు న్నారు. వసతి గృహంలో భోజన సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని, సమస్యలు పట్టించుకునే నాధుడే కరువయ్యారని విద్యార్థులు పేర్కొన్నారు. అదేవిధంగా హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల హాస్టల్లోకి ప్రతినిత్యం స్థానికేతరులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతి గృహంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా మరుగునీరు పారుదలలేక విద్యార్థులు అనారోగాల భారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాత్రి సమయంలో వసతి గృహంలోకి ఇతరులు ప్రవేశించి మద్యం సేవించి వసతి గృహ ఆవరణలోనే మద్యం బాటిల్లను పారవేస్తున్నారని విమర్శించారు. దీనివల్ల వసతి గృహ విద్యార్థులు తప్పుడు మార్గంలో పయనించే అవకాశం ఉందని శివకుమార్ అభిప్రాయపడ్డారు. ఇవన్నీ హాస్టల్ వార్డెన్ కి తెలిసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే వారిపై అసభ్య పదజాలంతో దూషించడం అతని పనితీరుకు అద్దం పడుతుందని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో విద్యార్థులతో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని శివకుమార్ హెచ్చరించారు.

## డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం భారత్ డైనమిక్స్ లిమిటెడ్ సిఎండి ఏ. మాధవరావు తో కలిసి భూములను పరిశీలించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా :**
జగ్గయ్యపేట నియోజకవర్గంలో డిఫెన్స్ క్లస్టర్ స్థాపనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)సూచనపై భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బిడీఎల్) ఉన్నతాధికారులు ఈరోజు పర్యటించారు. శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మరియు బృందంలో బిడిఎల్ సిఎండి ఏ. మాధవరావు, జిఎం ఎన్. సత్యనారాయణ, ఏపీఐఐసీ అధికారులు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ రోజు వారి బృందం వేదాద్రి, జయంతిపురం పరిసర ప్రాంతాల్లో డిఫెన్స్ క్లస్టర్‌కు అనువైన భూభాగాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించింది. భూముల స్థితి, రోడ్డు సౌకర్యాలు, నీటి లభ్యత, పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఇతర మౌలిక వసతులు వంటి కీలక అంశాలపై అధికారులు ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా డిఫెన్స్ అధికారులు మాట్లాడుతూ “భూములన్నిం టినీ పూర్తిగా పరిశీలించాము. డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు కోసం అవసరమైన అన్ని అనుకూల%-%ప్రతికూల పరిస్థితులను విశ్లేష స్తున్నాము. సాంకేతిక మూల్యాంకనం పూర్తయ్యాక ప్రాజెక్ట్‌కు సంబంధించిన తదుపరి కార్యాచరణను ప్రారంభిస్తాము,” అని తెలిపారు. అలాగే ప్రాథమిక పరీక్షలతో పాటు భూసామర్థ్యాన్ని



నిర్ధారించడానికి సాయిల్ టెస్టింగ్ నిర్వహించాలని నిర్ణయిం చామని, రాబోయే 15 రోజుల్లో సాంకేతిక విభాగాలు మళ్లీ వచ్చి మరిన్ని లోతైన పరిశీలనలు చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుతో జగ్గయ్యపేట నియోజ కవర్గం పరిశ్రమల కేంద్రంగా మారే అవకాశం ఉందని,వేలాది మంది యువతకు నేరుగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కలుగుతాయని,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందుతాయని,ప్రాంత ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే డిఫెన్స్ శాఖ అత్యంత వేగంగా స్పందించి క్షేత్రస్థాయికి రావడం చాలా సంతోషకరమని, ఇది ప్రభుత్వాల



మధ్య సమన్వయపూర్వక కృషి ఫలితమని అన్నారు. ఈ మహత్తర ప్రాజెక్ట్ జగ్గయ్యపేట నియోజకవర్గానికి రావడంలో కీలక పాత్ర పోషించిన నారా చంద్రబాబు నాయుడు కి, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కి, మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే తాతయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, తహసీల్దార్ మనోహర్, ఎంపీ కార్యాలయం నుండి మోహన్ బాబు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చిత్తూరు నగరంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న 12 వ రాష్ట్రస్థాయి సీనియర్ కుస్తీ పోటీలు బుధవారం ముగిశాయి

**చిత్తూరు :** రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి ఫ్రీ స్టైల్, గ్రీకో రోమన్, బాలికల ఫ్రీ స్టైల్ పోటీలకు125 మంది బాలురు, 50 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు,ఆలిండియా రెజ్లింగ్ ఫెడరే షన్ సంయుక్త కార్యదర్శి ఆర్కే పురుషోత్తం మీడియాతో మాట్లాడు తూ 3 విభాగాల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి బంగారు పతకానికి ఎంపికైన 24 మంది కుస్తీ క్రీడాకారులు ఈనెల 12, 13, 14 వ తేదీల్లో గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాదు నగరంలోని నేషనల్ స్టేడియంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. రెజ్లింగ్ క్రీడకు సంబంధించి ప్రపంచ స్థాయిలో భారతదేశానికి మంచి పేరు ఉందని, దేశంలో ప్రపంచ స్థాయి కుస్తీ క్రీడాకారులు ఉండడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా 2008వ సంవత్స రం నుంచి రెజ్లింగ్ విభాగంలో భారతదేశానికి క్రమం తప్ప కుండా పతకాలు




వస్తున్నాయని పేర్కొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో ఏపీఓఏ రాష్ట్ర కోశాధికారి ఆర్ శ్రీనివాసన్, ఏపీ రెజ్లింగ్ అసోసియేషన్ చిత్తూరు జిల్లా కార్యదర్శి టీఆర్ కుమార్, జిల్లా బాస్కెట్ బాల్



అసోసియేషన్ వ్యవస్థాపకులు సుదర్శన్ రెడ్డి, స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ ఎన్ వెంకట స్వామిరెడ్డి, పలువురు మ్యాచ్ రెఫరీలు తదితరులు పాల్గొన్నారు.

## SSC మోడల్ ప్రశ్న పత్రాల పుస్తకము ల ఉచితంగా పంపిణి.

**గార్లదిన్నె:** గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎస్సి మోడల్ ప్రశ్న పత్రాల పుస్తకము లను మండలం విద్యాశాఖ అధికారి వెంకటరమణ నాయక్ హెచ్.ఎం. నాగరాజు చేతుల మీదుగా యు.టి.ఎఫ్ విడుదల చేసిన ఎస్.ఎస్.సి పుస్తకాలను ఆవిష్కరించి పదోతరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. జరిగిన సమావేశానికి యు.టి.ఎఫ్. స్టేట్ ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎం.ఈ..ఓ , ప్రధానోపాధ్యాయులు నాగరాజు మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు రమణయ్య, బసవరాజు, శ్రీలత,శ్రీనివాస బాబు, దేవదానం,ముక్తియర్, కృష్ణవేణులను పాఠశాల పదో తరగతి విద్యార్థులకు తమ చేతుల ద్వారా డబ్బులు వేసుకొని పిల్లలకు ఉచితంగా పంచడం



అభినందనీయమన్నారు. మిగిలిన పాఠశాలలు దీనిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎస్.ఎస్.స్సి మోడల్ బుక్స్ ఎంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే రూపొందిం చబడి విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉన్నవనిఉపాధ్యాయులచే ప్రతి విద్యార్థి బాగా చదువుకొని గత సంవత్సరం ఈ పాఠశాల లో అత్యధి కంగా వచ్చిన మార్కులు 565 కంటే ఎక్కువ మార్కులు సాధించా లని, చదువుని ఇష్టంగా చదవాలని,చదువు ఒక ఆయుధమని అన్నారు. మీరు తప్పనిసరిగా ఉత్తీర్ణులై మీ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు. విద్యార్థులు 100 రోజుల యాక్షన్ ప్లాన్ నందు క్రమం తప్పకుండా చదివి, గుర్తుపెట్టుకుని మంచి మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. లిరమణయ్య బసవరాజు శ్రీనివాస బాబు లి మాట్లాడుతూ ఈ మోడల్ పుస్తకముల నుండి గత సంవత్సరం అన్ని సబ్జెక్టులలో 50 శాతం నుండి 80% మార్కులు ఈ మోడల్ పేపర్ల నుంచే ప్రశ్నలు వచ్చాయని కాబట్టి విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తీర్ణులు కావాలని కోరారు కోరారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లోకి ఉద్యమం

**సీఎంకు 10 వేల పోస్ట్ కార్డులు పంపిస్తాం**
**నెల్లూరులో కలిపేంత వరకూ పోరాటం**
**జేఏసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ దశరథరామిరెడ్డి**
**గూడూరు రోటరీ భవన్ లో జేఏసీ సభ్యుల సమావేశం**

**గూడూరు :** గూడూరు పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాలకు ఉద్యమాన్ని తీసుకెళుతామని గూడూరు జిల్లా సాధన సమితి జేఏసీ సెంట్రల్ కమిటీ కన్వీనర్ బీ. దశరధ రామిరెడ్డి అన్నారు. బుధవారం తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని రోటరీ భవన్ లో జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో 20 రోజుల కార్యాచరణను రూపొందించారు. బుధ వారం సాయంత్రం పోస్టు కార్డుల ఉద్యమాన్ని ముత్యాలపేట సెంటర్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గం నుండి ప్రతి ఒక్కరి సహకారంతో ముఖ్యమంత్రి కార్యాలయానికి 10 వేల




పోస్టు కార్డులు పంపించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలి పారు. అదేవిధంగా అధికారుల అనుమతితో గూడూరు టవర్ క్లాక్ సెంటర్ లో శాంతియుత నిరాహార దీక్షకు శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. ఆ శిబిరంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థ లు, వివిధ క్లబ్ లు, ఆర్టీసీ యూనియన్లు, ఉపా ధ్యాయ సంఘాలు, దళిత, మైనారిటీ, బీసీ సంఘా ల వారిని ఆహ్వానించి నెల రోజులపాటు రిలే దీక్షలు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు పట్టణ, నియో జకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు శంకర్ రెడ్డి, నాసిన భాస్కర్ గౌడ్, జీ.శశి కుమార్, పామంజి మణి, ఎంబేటీ చంద్రయ్య, షేక్ జమాలుల్లా, ఆర్టీసీ యూనియన్ నాయకులు వైవీ. నారాయణ, వై. శ్రీనివాసులు, ఎం.సునీల్, వై.సునీల్, సిసింద్రీ, గౌస్ బాషా, ఎండి.ఇబ్రహీం, షేక్ ఇబ్రహీం, లేబాకు సుబ్బయ్య, ఫయాజ్, పఠాన్ అలీఖాన్, చల్లా వెంకటేశ్వర్లు,సాయినాథ్, శ్రీనివాసమూర్తి,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# కోహ్లీ, రుతురాజ్ గైక్వాడ్ స్వైరవిహారం

రాయ్‌పూర్‌లో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో వన్డేలో రుతురాజ్‌గైక్వాడ్, విరాట్ కోహ్లీ సెంచరీలతో రెచ్చిపోయారు. మొదట్లో బ్యాటింగ్ చేయడానికి భారత్ బ్యాట్స్‌మెన్ కాస్త ఇబ్బంది పడ్డారు. అదే టైంలో సఫారీలు మాత్రం వైడ్‌ల రూపంలో పరుగులు సమర్పించుకోవడంతో భారత్‌పై ఒత్తిడి పడలేదు. అయితే 62 పరుగుల వద్ద భారత్ రెండు వికెట్లు కోల్పోయింది. అప్పుడు కోహ్లీకి గైక్వాడ్ జత కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ 77 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. 105 పరుగులు వద్ద అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లీ 90 బంతుల్లో సెంచరీ చేశాడు. తర్వాత స్కోరు పెంచే క్రమంలో 102 పరుగులకు అవుట్ అయ్యాడు. తన ఇన్నింగ్స్‌లో 7 ఫోర్‌లు, రెండు సిక్స్‌లు కొట్టాడు. మూడు మ్యాచ్‌ల ద్వైపాక్షిక సిరీస్‌లో భారత్ %జం% దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న రెండవ 50 ఓవర్ల మ్యాచ్‌లో ఆడుతూ విరాట్ కోహ్లీ తన 53వ వన్డే సెంచరీని సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌తో, అతను చరిత్రలో అత్యధిక వన్డే సెంచరీల రికార్డును తానే బద్దలు కొట్టాడు, 49 సెంచరీలతో రెండో స్థానంలో ఉన్న సచిన్ టెండూల్కర్ కంటే నాలుగు సెంచరీలు ముందంజలో ఉన్నాడు. ఈరోజు కోహ్లీ 90 బంతులు ఎదుర్కొని, రెగ్యులర్ స్ట్రైక్ రొటేషన్, హిట్టింగ్‌తో అద్భుతమైన సెంచరీ సాధించాడు. టాప్ 5లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మాత్రమే యాక్టివ్ ప్లేయర్లు, ఇప్పట్లో విరాట్ నెమ్మదించే సూచనలు కనిపించడం లేదు. అతను తన ఆటను ముగించే సమయానికి ఈ సంఖ్యను మరింత పెంచే అవకాశం ఉన్నట్టు స్పష్టమవుతోంది. మూడో స్థానంలో ఉన్న రోహిత్ కూడా తన సెంచరీల సంఖ్యను ఎంత పెంచినా మూడో స్థానం దాటి వెళ్లే అవకాశాలులేవు. రుతురాజ్ గైక్వాడ్ జాతీయ జట్టు తరపున తన తొలి సెంచరీని నమోదు చేయడం ద్వారా వ్యక్తిగత మైలురాయిని



చేరుకున్నాడు. ఇండియా %ూ% తరపున ఇంతకు ముందు సెంచరీలు చేశాడు, కానీ సీనియర్ జట్టు తరపున ఇది అతని తొలి సెంచరీ. న్యూ రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో 77 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్సర్లు బాది ఈ ఘనతను సాధించాడు. ఈ చిరస్మరణీయ సెంచరీ సాధించడంలో, గైక్వాడ్ విరాట్ కోహ్లీతో కలిసి 150 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా నెలకొల్పాడు. వీరు ఇద్దరూ కలిసి భారత్‌ను స్థిరమైన రన్‌రేటుతో భారత్ స్కోరు పెంచడంలో కీలక పాత్ర పోషించారు. ఈ పిచ్‌పై విజయం సాధించాలంటే 300 పరుగుల మార్కును దాటాల్సి ఉంటుంది. రాంచీలో జరిగిన తొలి %ాణ×% మ్యాచ్‌లో 350 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చినా ప్రోటీస్ జట్టుకు గట్టి పోటీనిచ్చింది. గెలిస్తే భారత్‌కు సిరీస్ విజయం లభిస్తుంది, ఇది ఆస్ట్రేలియాతో జరిగిన 2-1 %ాణ×% సిరీస్‌ను కోల్పోయిన తర్వాత, దక్షిణాఫ్రికాతో జరిగిన 2-0 టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన తర్వాత కూడా వారికి మంచి బూస్ట్‌లా మారుతుంది.

# తిరిగి టీంలోకి వచ్చిన శుభ్‌మన్

## టీ20 సిరీస్‌కు ఇండియా జట్టు ప్రకటన

దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. మెడ గాయం కారణంగా దక్షిణాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌కు దూరమైన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి జట్టులోకి వచ్చాడు. సూర్యకుమార్ యాదవ్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. దక్షిణాఫ్రికా ప్రస్తుతం టీమిండియా వన్డేలు ఆడుతోంది. రెండో వన్డే రాయ్‌పూర్‌లో జరుగుతోంది. మూడో వన్డే ఆరో తేదీ విశాఖలో జరగనుంది. ఈ సిరీస్‌కు రాహుల్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు జరుగుతుంది. డిసెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు బీసీసీఐ 15 మంది సభ్యుల భారత జట్టును ప్రకటించింది. 2025 ఆసియా కప్‌లో ఆడిన జట్టునే సెలక్టర్లు ఎంపిక చేశారు. వరుణ్ చక్రవర్తి, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ నలుగురు స్పిన్నర్లు. అదనంగా, 15 మంది సభ్యుల జట్టులో ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు: జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా. బ్యాటింగ్ విభాగంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ, సంజూ శాంసన్ ఉన్నారు. జితేష్, శాంసన్ ఇద్దరు వికెట్ కీపర్లు. దక్షిణాఫ్రికాతో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టు - సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివం దూబే, అక్షర్



పటేల్, జితేష్ శర్మ, సంజు శామ్సన్, జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ భారత్-దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో తొలి మ్యాచ్ డిసెంబర్ 9న కటక్‌లో జరుగుతుంది. రెండో టీ20 మ్యాచ్ డిసెంబర్ 11న న్యూ చండీగఢ్‌లో, మూడో టీ20 మ్యాచ్ డిసెంబర్ 14న ధర్మశాలలో జరుగుతుంది. నాలుగో టీ20 మ్యాచ్ డిసెంబర్ 17న లక్నోలో, చివరి, ఐదవ టీ20 మ్యాచ్ డిసెంబర్ 19న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.

# జోష్ ఇంగ్లిస్ అద్భుతమైన సెంచరీ

స్ట్రేలియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య యాషెస్ సిరీస్‌లో రెండవ టెస్ట్ గబ్బాలో జరుగుతుంది. ఇది డే-నైట్ టెస్ట్ అవుతుంది. దీని కోసం ఆస్ట్రేలియా జట్టులో మార్పు ఉంది. జట్టులోని టాప్ ఆర్డర్‌లో ఉస్మాన్ ఖవాజాను తొలగించడం వల్ల ఈ మార్పు జరిగింది. గబ్బాలో జరగనున్న డే-నైట్ టెస్ట్‌లో ఉస్మాన్ ఖవాజా స్థానంలో, ఈ సంవత్సరం జనవరిలో 10 ఏళ్ల చరిత్రను పునరావృతం చేసిన బ్యాట్స్‌మన్‌ను జట్టులో చేర్చారు. రెండవ టెస్ట్‌లో ఆస్ట్రేలియా జట్టులో భాగమైన జోష్ ఇంగ్లిస్ గురించి మనం మాట్లాడుతున్నాం. ఈ ఏడాది జనవరిలో జోష్ ఇంగ్లిస్ తన టెస్ట్ అరంగేట్రం చేశాడు. శ్రీలంక పర్యటనలో అతని అరంగేట్రం జరిగింది. అక్కడ అతను గాలేలో తన మొదటి టెస్ట్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. దీంతో 10 సంవత్సరాల రికార్డును బద్దలు కొట్టాడు. 2015లో ఆడమ్ వోగ్స్ తర్వాత, టెస్ట్ అరంగేట్రంలో సెంచరీ సాధించిన రెండవ ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్‌గా జోష్ ఇంగ్లిస్ నిలిచాడు. జనవరి 2025లో టెస్ట్ అరంగేట్రం చేసిన జోష్ ఇంగ్లిస్, ఆరు నెలల తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగి రావడంతో డిసెంబర్ 2025లో మరోసారి ముఖ్యాంశాల్లోకి వచ్చాడు. జూన్ 2025లో తన చివరి టెస్ట్ ఆడిన జోష్ ఇంగ్లిస్, డిసెంబర్ 2025లో జరగనున్న డే-నైట్ టెస్ట్‌లో ఆడుతున్నట్లు కనిపించవచ్చు. ఉస్మాన్ ఖవాజా స్థానంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. కానీ అతను మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం ఉంది. జోష్ ఇంగ్లిస్ టెస్ట్ రికార్డు అద్భుతంగా ఉంది. అతను ఇప్పటివరకు ఆడిన మూడు టెస్ట్‌లలో నాలుగు



ఇన్నింగ్స్‌లలో 119 పరుగులు, 1 సెంచరీ చేశాడు. ఈ కాలంలో అతని సగటు 29.75గా ఉంది. రెండవ టెస్ట్ జట్టులో ఇంగ్లిస్ చేరికను తాత్కాలిక కెప్టెన్ స్టీవ్ స్మిత్ స్వయంగా ధృవీకరించాడు. ఇంగ్లిస్ తన కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాడా లేదా అనేది మ్యాచ్ సమయంలో మాత్రమే తెలుస్తుంది. ఇదిలా ఉండగా, ఉస్మాన్ ఖవాజా వెన్నునొప్పితో బాధపడుతున్నారని, దీని కారణంగా అతను రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడని తెలుస్తోంది. గాయం ఉన్నప్పటికీ, ఖవాజా జట్టుతోనే ఉంటాడని, తన పునరావాసాన్ని కొనసాగిస్తాడని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది.

# ఎవరైనా దేశవాలీలో ఆడాల్సిందే



టీమిండియా మాజీ సారథులు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరికీ బీసీసీఐ చాలా క్లియర్ మెసేజ్ పంపింది. వారి ఫామ్ అద్భుతంగా ఉన్నా, ఫిట్‌నెస్ మెరుగుపడినా.. జాతీయ జట్టుకు ఆడనప్పుడు తప్పకుండా దేశవాళీ క్రికెట్‌లో తమ రాష్ట్ర జట్లకు ప్రాతినిధ్యం వహించాల్సిందేనని బోర్డు కరాఖండీగా చెప్పింది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో వచ్చిన ఈ కఠిన నిర్ణయం.. అత్యుత్తమ ఆటగాళ్లకు కూడా వర్తించనుంది. టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గౌతమ్ గంభీర్.. రోహిత్ శర్మకు ఒక విషయం స్పష్టం చేశారు. అదేంటంటే, 2027 ఐసీసీ వన్డే వరల్డ్ కప్ జట్టులో స్థానం నిలబెట్టుకోవాలంటే, విజయ్ హజారే ట్రోఫీలో కచ్చితంగా ఆడాల్సిందేనని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు రోహిత్ శర్మ రాబోయే విజయ్ హజారే ట్రోఫీ సీజన్‌కు ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తన లభ్యతను ధృవీకరించినట్లు రిపోర్టులు చెబుతున్నాయి. గతంలో బార్డర్-గవాస్కర్ ట్రోఫీకి ముందు, ఇదే పాలసీలో భాగంగా రోహిత్, విరాట్ కోహ్లీ ఇద్దరూ రంజీ ట్రోఫీలో కూడా ఆడాల్సి వచ్చింది. ఈ దేశవాళీ క్రికెట్ పాలసీకి విరాట్ కోహ్లీ కూడా లొంగక తప్పలేదు. ఢిల్లీ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరఫున ఆడటానికి సిద్ధంగా ఉన్నట్లు అధికారికంగా ప్రకటించారు. కోహ్లీ గ్రూప్ దశలోని నాలుగు మ్యాచ్‌ల్లో ఆడనున్నాడు. ఢిల్లీ జట్టు డిసెంబర్ 24 నుంచి ప్రారంభమయ్యే ఈ టోర్నీలో తమ మొదటి మ్యాచ్‌ను ఆంధ్రతో అలూర్‌లో ఆడనుంది. దాదాపు 15 ఏళ్ల తర్వాత కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీలో ఆడటం ఇదే మొదటిసారి కానుంది. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ (రోహిత్), %=జదీ% (కోహ్లీ) కెప్టెన్‌లుగా తరచూ తలపడే ఈ ఇద్దరు దిగ్గజాలు, దాదాపు 15 ఏళ్లలో దేశవాళీ క్రికెట్‌లో ఒకరిపై ఒకరు ఆడలేదు. ఈసారి విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ (ముంబై), కోహ్లీ (ఢిల్లీ) గ్రూపులు వేరుగా ఉన్నప్పటికీ, వారి జట్లు కనుక నాకౌట్ రౌండ్స్‌కు చేరుకుంటే, ఈ ఇద్దరు భారత వెటరన్స్ ఒకరిపై ఒకరు తలపడే అద్భుతమైన అవకాశం ఉంది. ఈ పోరు కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ దేశవాళీ టోర్నమెంట్‌లోకి రోహిత్ శర్మ మరింత బలమైన ఆటగాడిగా తిరిగి వస్తున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు దాదాపు 11 కిలోల బరువు తగ్గి, ఫిట్‌నెస్‌ను గణనీయంగా మెరుగుపరుచుకున్న రోహిత్ మరింత చురుకుగా కనిపిస్తున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు తిరిగి వచ్చిన తర్వాత ఆడిన 4 మ్యాచ్‌ల్లో 86.33 సగటుతో ఏకంగా 259 పరుగులు

# మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు



టీమిండియా వెటరన్ పేసర్ మోహిత్ శర్మ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు అన్ని ఫార్మాట్స్‌కు అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటిస్తున్నానని తెలిపాడు. బుధవారం ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా 37 ఏళ్ల మోహిత్ శర్మ తన నిర్ణయాన్ని వెల్లడించాడు.'ఈ రోజు నేను అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు పలుకుతున్నాను. హర్యానాకు ప్రాతినిథ్యం వహించడం నుంచి భారత్ జెర్సీ ధరించి ఐపీఎల్ ఆడేవరకు సాగిన నా ప్రయాణం నాకు దక్కిన వరం.'అని మోహిత్ శర్మ పేర్కొన్నాడు. మోహిత్ శర్మ రిటైర్మెంట్‌పై తన చివరి ఐపీఎల్ టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్ స్పందించింది. 'మీ బ్యాక్-ఆఫ్-ది-హ్యాండ్ స్లోయర్ బంతులతో డెత్ ఓవర్లలో బౌలింగ్‌ను విప్లవాత్మకం చేశారు. గొప్ప కెరీర్‌కు అభినందనలు, మోహిత్ భాయ్' అని ప్రశంసించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో మోహిత్ శర్మ సుదీర్ఘ కాలం ఆడకపోయినప్పటికీ బౌలర్‌గా తనదైన ముద్ర వేసుకున్నాడు. హర్యానాతో దేశవాళీ క్రికెట్ కెరీర్ ప్రారంభించిన మోహిత్ శర్మ.. భారత్‌కు కూడా ప్రాతినిథ్యం వహించాడు. కానీ ఐపీఎల్ 2013లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున మెరుగైన ప్రదర్శన చేయడంతోనే అతనికి గుర్తింపు లభించింది. ముఖ్యంగా డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా అతనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. భారత్ తరపున 2013లో జింబాబ్వేతో జరిగిన వన్డే మ్యాచ్‌తో మోహిత్ శర్మ అరంగేట్రం చేశాడు. 2015 వన్డే ప్రపంచకప్ జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. భారత్ తరపున 26 వన్డేలు ఆడి 31 వికెట్లు, 6 టీ20ల్లో 6 వికెట్లు తీసాడు. 2015లోనే మోహిత్ శర్మ అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. ఆ తర్వాత అతనికి అవకాశాలు రాలేదు. చివరిసారిగా అతను సౌతాఫ్రికాతో 2015లో వన్డే మ్యాచ్ ఆడాడు.

# హార్దిక్ సెల్ఫీ కోసం గ్రౌండ్‌లోకి దూసుకెళ్లిన అభిమాని



టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. రెండు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన హార్దిక్ వచ్చీ రావడంతోనే అదిరే ఇన్నింగ్స్ ఆడాడు. ఈ టోర్నీలో బరోడాకు ప్రాతినిధ్యం వహిస్తున్న హార్దిక్ 42 బంతుల్లోనే 77రి పరుగులతో అదిరే ఇన్నింగ్స్‌తో సత్తా చాటాడు. దీంతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా మంగళవారం బరోడా- పంజాబ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లోనే హార్దిక్ కమ్‌బ్యాక్ ఇచ్చాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యాన్ని బరోడా 19.1 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఛేదనలో హార్దిక్ పాండ్య (77రి పరుగులు, 42 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లు) చెలరేగి ఆడాడు. ఛేదనలో ఓపెనర్లు విష్ణు సోలంకి (43 పరుగులు, 21 బంతుల్లో),శాశ్వత్ రావత్ (31పరుగులు, 18 బంతుల్లో) శుభారంభం అందించారు. వన్‌డౌన్ బ్యాటర్ శివాలిక్ వర్మ (47బీ 31 బంతుల్లో) రాణించాడు. మ్యాచ్ జరుగుతుండగా అభిమానులు హార్దిక్ కోసం పలుమార్లు గ్రౌండ్‌లోకి దూసుకెళ్లారు. మ్యాచ్ చూస్తుండగానే సడెన్‌గా వారు, సెక్యూరిటీలను తప్పించుకొని గ్రౌండ్‌లోకి ప్రవేశించారు. వెంటనే సెక్యూరిటీ గార్డులు, పోలీసులు వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ గందరగోళంలోనే హార్దిక్ తన అభిమానులకు సెల్ఫీ ఇచ్చాడు. అనంతరం ఆ ఇద్దరిని పోలీసులు బయటకు తీసుకెళ్లారు. అయితే ఈ సెప్టెంబర్‌లో దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ టోర్నీలో హార్దిక్ గాయపడ్డాడు. దీంతో దాదాపు రెండున్నర నెలలు ఆటకు దూరమయ్యాడు.

## గంభీర్ నాపై ఫుల్ ప్రెజర్

# పెట్టేస్తున్నాడు..

రాయ్‌పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరగనున్న రెండో వన్డే మ్యాచ్‌కు ముందు, భారత యువ బ్యాటర్ తిలక్ వర్మ తన ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర గురించి కీలక విషయాలను పంచుకున్నాడు. ప్రాక్టీస్‌లో గంభీర్ వ్యూహం గౌతమ్ గంభీర్ తనను ప్రాక్టీస్ సెషన్లలో ఉద్దేశపూర్వకంగా ఒత్తిడికి గురిచేస్తారని తిలక్ వర్మ తెలిపాడు. "గౌతమ్ సర్ నాకు ఎప్పుడూ ఆత్మవిశ్వాసాన్ని ఇస్తారు. నా దగ్గర నైపుణ్యం ఉందని, అన్ని ఫార్మాట్లలో రాణించగలనని చెబుతుంటారు. అయితే, మ్యాచ్‌లలో ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకునేందుకు ఆయన ప్రాక్టీస్ సెషన్లలోనే నాపై ఒత్తిడి తెస్తారు. నా సామర్థ్యంపై నమ్మకం ఉండటంతో ఆయన ఎప్పుడూ నాకు సవాళ్లు విసురుతుంటారు. ఆ మద్దతు నాకు చాలా విలువైనది," అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో కలిసి ఆడటం తన ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేస్తుందని తిలక్ వర్మ చెప్పాడు. "రోహిత్ భాయ్, విరాట్ భాయ్ జట్టులో ఉంటే కాన్ఫిడెన్స్ లెవల్స్ పూర్తిగా వేరుగా ఉంటాయి. వారి వద్ద అపారమైన అనుభవం, జ్ఞానం ఉన్నాయి. వారి నుంచి సాధ్యమైనంత ఎక్కువ నేర్చుకోవ డానికి ప్రయత్నిస్తాను," అని ఆయన అన్నాడు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ ఫిట్‌నెస్, వికెట్ల మధ్య పరుగెత్తే తీరు గురించి ఆయనతో ఎక్కువగా చర్చిస్తానని తిలక్ తెలిపాడు. విరాట్ కోహ్లీలోని తీవ్రత అద్భుతమని, ఆయనతో కలిసి బ్యాటింగ్ చేయడం, వికెట్ల మధ్య పరుగెత్తడం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నాడు. రాంచీలో జరిగిన మొదటి వన్డేలో భారత్ 17 పరుగుల తేడాతో విజయం సాధించి, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.


# ప్రియాంక చోప్రాకు కల్కిలో ఆఫర్?



ప్రపంచవ్యాప్తంగా స్టార్‌డమ్ సంపాదించిన గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రాకు తెలుగు ప్రేక్షకులలోను ప్రత్యేక గుర్తింపు ఉంది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత బాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు తనదైన ముద్ర వేసుకున్న ఆమె మహేష్ బాబు- ఎస్.ఎస్.రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం వారణాసిలో మందాకిని అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈవెంట్‌లో ప్రియాంక తన లుక్‌తో ఆకట్టుకుంది. అయితే ఒకవైపు వారణాసి చిత్రం చేస్తున్న ప్రియాంక చోప్రా ఇప్పుడు మరో తెలుగు సినిమాకి సైన్ చేసిందని అంటున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న కల్కి 2 కోసం ఆమెని సంప్రదించగా దానికి ప్రియాంక గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. కల్కి తొలి పార్ట్‌లో నటించిన దీపికా పదుకొణెలి పలు కారణాల వలన తప్పుకోవడంతో ఆ స్థానంలో ప్రియాంకని తీసుకుంటున్నట్టు టాక్.సీక్వెల్‌లో కమల్ హాసన్ విలన్‌గా కనిపించి తన నటనతో ప్రేక్షకుల మైండ్ బ్లాక్ చేయనున్నాడు. సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి ప్రియాంక ఇందులో నటించనుందని వస్తున్న వార్తలలో నిజం ఎంత ఉందనేది తెలియాల్సి ఉంది. 2000లో మిస్ వరల్డ్‌గా కిరీటాన్ని గెలుచుకున్న ప్రియాంక, తర్వాత హిందీ చిత్రాల్లో వరుస విజయాలు సాధించారు. ఫ్యాషన్ చిత్రంతో జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకుని దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందారు. ఆ తర్వాత హాలీవుడ్‌లో క్వాంటికో, బేవాచ్, సిటాడెల్ వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. రామ్ చరణ్‌తో కలిసి ఆమె నటించిన జంజీర్ రీమేక్‌తో టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితురాలయ్యారు. ఆ చిత్రం తెలుగులో తుఫాన్‌గా విడుదలైంది.

# సమంతకు నిడుమోరు గృహంలోకి ఆహ్వానం

## ఎమోషనల్ పోస్ట్ పంచుకున్న రాజ్ సోదరి శీతల్



అగ్ర కథానాయిక సమంత, దర్శకుడు రాజ్ నిడిమోరు జంటకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఇక డిసెంబర్ 2న సమంతకు అత్త వారింట్లో గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ఈ మేరకు రాజ్ సోదరి శీతల్ ఈ జంటకు విషెస్ చెబుతూ ఒక ఎమోషనల్ నోట్ పంచుకున్నారు. నిడిమోరు ఫ్యామిలీలోకి సమంతను ఆహ్వానిస్తూ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటానని అన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యామిలీ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఆనందంతో మాటలు రావడం లేదు. గొప్ప భక్తుడు ఆర్తితో నిండిన హృదయంతో శివలింగాన్ని ఆలింగనం చేసుకుంటే ఎంత ఆనందంగా ఉంటాడో ఈరోజు నేను అలా ఉన్నాను. ఆనందబాష్పాలతో నా హృదయం ఉప్పొంగుతోంది. నేడు మా కుటుంబం పరిపూర్ణమైంది. సమంత- రాజ్ ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ముందుకుసాగుతుండడం చూసి మాకెంతో గర్వంగా ఉంది. ఒకరిపై ఒకరికి గౌరవం, నిజాయతీతో రెండు హృదయాలు ఒకే మార్గాన్ని ఎంచుకున్నప్పుడు వారి జీవితం ప్రశాంతతో నిండిపోతుంది. మేము వీరికి ఎప్పుడూ అండగా ఉంటాము' అని రాసుకొచ్చారు. ఈషా ఫౌండేషన్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు.



# ఐటమ్ సాంగ్‌లతో పూజ అదుర్స్

## అల్లు అర్జున్-అట్లీ సినిమాలో ఛాన్స్ వచ్చినట్లు ప్రచారం

తెలుగు సినీ పరిశ్రమలో ఒకప్పుడు టాప్ హీరోలందరి సరసన వరుసగా నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డే, గత కొన్నేళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఆమె నటించిన కొన్ని పెద్ద సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోయినా స్టార్ ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదు. గ్లామర్, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ లాంటి అంశాల్లో పూజాతో సరితూగే వారు లేరని చెప్పాలి. అల్లు అర్జున్, మహేశ్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్ వంటి అగ్రనటులతో నటించటం ఆమె కెరీర్‌కే ప్రత్యేక గుర్తింపునిచ్చింది వరుస ఫ్లాప్‌ల వల్ల లీడ్ రోల్స్ తగ్గినా, పూజా మాత్రం వెనక్కి తగ్గలేదు. హీరోయిన్‌గా కాకపోయినా, స్పెషల్ సాంగ్స్, స్పెషల్ రోల్స్ చేసుకుంటూ తన స్టార్ ప్రెజెన్స్‌ను కొనసాగించాలని నిర్ణయించుకుంది. 'కూలీ' సినిమాలో 'మౌనిక' సాంగ్ విజయంతో పూజా మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆమె డాన్స్, లుక్స్, గ్లామర్ ఆ పాటను దక్షిణాది వ్యాప్తంగా వైరల్ చేశాయి. ఈ సాంగ్ హిట్ తర్వాత పూజాకు స్పెషల్ సాంగ్ ఆఫర్లు వరుసగా వస్తున్నాయి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ ప్రాజెక్ట్‌లోని ప్రత్యేక గీతం కోసం పూజా హెగ్డేను ఫైనల్ చేసినట్లు సమాచారం. ఈ సాంగ్ కోసం ఆమెకు రూ.5 కోట్లు పారితోషికం ఆఫర్ చేసినట్లు టాలీవుడ్ సర్కిల్స్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఒక ఐటెమ్ సాంగ్‌కి ఇది అరుదైన భారీ రేమ్యునరేషన్. ఇది పూజా మార్కెట్ ఇంకా బలంగానే ఉందని మరోసారి నిరూపిస్తోంది. సినిమా అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ ఫేవరెట్. 2010లో మిస్ ఇండియా పోటీలో రెండోస్థానం సాధించి గ్లామర్ రంగంలోకి అడుగుపెట్టిన పూజా హెగ్డే 2012లో తమిళం 'ముగమూడి' ద్వారా సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. 2014లో వరుణ్ తేజ్ సరసన 'ముకుంద' తో టాలీవుడ్‌కి పరిచయం కాగా, ఆ తర్వాత 'ఒక లైలా కోసం', బాలీవుడ్‌లో 'మోహెంజో దారో' వంటి సినిమాలతో ప్రయాణం కొనసాగించింది. ప్రస్తుతం ఆమె ప్రధాన పాత్రలకంటే స్పెషల్ సాంగ్‌లపైనే దృష్టి పెడుతుంది. స్పెషల్ సాంగ్‌లతో తన మార్కెట్‌ను తిరిగి పదిలం చేసుకుంటున్న పూజా, త్వరలోనే మళ్లీ స్టార్ హీరోల సరసన హీరోయిన్‌గా కనిపించే అవకాశాలు బలంగా ఉన్నాయని టాక్.



# కార్తీ...తెలుగులో అన్నగారు వస్తారు

స్టార్ నటుడు కార్తీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్ . తెలుగులో ఈ చిత్రం అన్నగారు వస్తారు అనే పేరుతో విడుదల కాబోతుంది. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి కథానాయికగా నటిస్తుండగా.. సత్యరాజ్, రాజ్‌కిరణ్, జిఎం సుందర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. స్టూడియో గ్రీన్ పతాకంపై కెఇ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి తాజాగా విడుదల తేదీని ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాను డిసెంబర్ 12న తమిళంతో పాటు తెలుగులో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమాలో కార్తీ పోలీస్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు కార్తీ సర్దార్ 2ని కూడా విడుదలకు సిద్ధం చేస్తున్నాడు.





# ఐఎండీబీ 2025 పాప్యులర్ స్టార్స్

## : జాబితాలో టాలీవుడ్‌కు నిరాశ.. టాప్‌లో బాలీవుడ్ కుర్రాళ్లు!

సినిమా రేటింగ్స్, రివ్యూలకు అత్యంత ప్రామాణిక వేదికగా భావించే ఇంటర్నెట్ మూవీ డేటా బేస్ (ఐఎండీబీ) ఈ ఏడాదికి గాను మోస్ట్ పాప్యులర్ భారతీయ తారల జాబితాను విడుదల చేసింది. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా విడుదలైన ఈ లిస్ట్ సినీ అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, ఈ జాబితాలో తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఒక్క నటుడికి కూడా స్థానం లభించకపోవడం గమనార్హం.ఐఎండీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం ఈ ఏడాది పాప్యులర్ స్టార్స్ జాబితాలో 'సైయారా' సినిమాతో విజయం అందుకున్న బాలీవుడ్ యువ నటులు అహన్ పాండే, అనిత్ పడ్డా




వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. 'కూలీ' చిత్రంలో ప్రత్యేక పాత్రలో కనిపించిన అగ్ర నటుడు ఆమిర్ ఖాన్ మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. 'హోమ్




# దురంధర్ మూవీపై సద్దుమణిగిన వివాదం

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్ హీరోగా రాబోతున్న తాజా చిత్రం 'ధురంధర్' పై తలెత్తిన వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ సినిమా కథకు, అమరుడైన మేజర్ మోహిత్ శర్మ జీవితానికి ఎటువంటి సంబంధం లేదని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ స్పష్టం చేసింది. మేజర్ మోహిత్ శర్మ జీవిత చరిత్ర ఆధారంగా తమ అనుమతి లేకుండా ఈ సినిమాను తెరకెక్కించారంటూ ఆయన తల్లిదండ్రులు కొద్ది రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. మీడియాతో పాటు, సోషల్ మీడియాలోనూ ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ జీవితాధారంగానే తెరకెక్కిందన్న చర్చ జరిగిందని, దీనిపై చిత్ర బృందం తమను సంప్రదించడం గానీ, స్పందించడం గానీ చేయలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కారణంగా, సినిమాను తమకు ప్రత్యేకంగా చూపించాలని, అప్పటివరకు విడుదలను నిలిపివేయాలని వారు కోర్టును అభ్యర్థించారు. దీంతో ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ సినిమాను పునః పరిశీలించింది.పునః పరిశీలన అనంతరం 'ధురంధర్' చిత్రం కేవలం ఒక కాల్పనిక కథ అని, ఇది మేజర్ మోహిత్ శర్మ జీవితాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించబడలేదని కోర్టుకు నివేదించింది. దీంతో ఈ సినిమాపై ఉన్న వివాదం


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com